

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 464 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 14 ఆగస్టు 2025 | వెల : 4/-


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



# రెండేళ్లైనా ఇంకా ఎప్పుడు?

- నామినేటెడ్ పదవుల కోసం ఆరాటం
- నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలు ముమ్మర ప్రయత్నాలు
- చాలామంది నేతల్లో వారికిచ్చిన హామీని నెరవే ర్చుతారనే నమ్మకంతో ఉన్నారు
- రాష్ట్ర స్థా యి కార్పొరేషన్ చైర్మన్ల కోసం కీలకమైన కార్పొరేషన్లలో డైరెక్టర్ పదవులతోపాటు, కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల కో సం ఆశావహులు



హైదరాబాద్

నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన నేపథ్యంలో నామినేటెడ్ పదవులను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తారనే ఆశాభావం నాయకుల్లో ఉంది. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల సమ యాల్లో టిక్కెట్లకు పోటీపడి నాడు అధిష్టానం హామీ మేరకు ఉపసంహరించుకున్న నేతల్లో కొందరికి పదవులు దక్కాయి. చాలామంది నేతల్లో వారికిచ్చిన హామీని నెరవే ర్చుతారనే నమ్మకంతో ఉన్నారు. రాష్ట్ర స్థా యి కార్పొరేషన్ చైర్మన్ల కోసం కీలకమైన కార్పొరేషన్లలో డైరెక్టర్ పదవులతోపాటు, కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల కో సం ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో ఎవరికి పదవీయోగం కలుగు తుందనేది ఆసక్తిగా మారింది.సీఎం రేవంత్ రెడ్డి త్వరలో భర్తీ ఉంటుందని ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన మం త్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చుట్టూ ఆ శావహులు ప్రదక్షిణలు చేస్తున్నారు. రా ష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లో క్సభ ఎన్నికలకు ముందు తొలిదశలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్లకు పాలకమండళ్లను ని యమించింది.ఉమ్మడి జిల్లా నుంచి మ హిళా కమిషన్ చైర్మన్ గా నేరెళ్ల శారద, ప్ర భుత్వ సలహాదారుగా అర్కాల వేణుగోపాల్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ గా అహ్మద్ పాషా, సుడా చైర్మన్ గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితోపాటు కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి గ్రంథాల య సంస్థ చైర్మన్లను నియమించారు. మొ త్తం ఏడుగురికి పదవులు దక్కాయి.జిల్లాలోని అందరు నాయకులతో సమన్వయం చేసుకునే - మిగతా3లో



## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్

- ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి
- ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు
- రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులు

# అప్రమత్తంగా ఉండాలి

- రానున్న మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి.. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్
- హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు
- ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్
- అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి కీలక సూచనలు
- ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మార్గనిర్దేశం
- ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్లౌడ్ బరెస్ట్ సందర్భంలో అనుసరించాల్సిన కార్యచరణ, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. - మిగతా3లో



## గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!

- ఎస్ఐఆర్‌పై సుప్రీం కోర్టు
- ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ
- ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది
- ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి తీసుకుంటున్నారు"



## నా ప్రాణానికి ప్రమాదం

- మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావిస్తూ పుణే కోర్టులో రాహుల్ గాంధీ పిటిషన్..!
- 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి
- మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్
- రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలి



## కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు తెలుసుకున్నారు

- ఆరు గ్యారెంటీల అమలుపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాలు
- ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారు
- 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదు

హైదరాబాద్

దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దమ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కేటీఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆయన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ఆరు - మిగతా3లో

## కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది

- తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోంది
- కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోంది
- తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించారు
- ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది : ఐటీ మంత్రి శ్రీధర్



హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వంపై ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరోసారి విమర్శలతో విరుచుకుపడ్డారు. తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించారని - మిగతా3లో

## కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ నియామకం రద్దు

- గతంలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలు సుప్రీంకోర్టులో పిటిషన్
- గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకంపై తాత్కాలికంగా స్టే
- తదుపరి విచారణను సెప్టెంబర్ 17కు వాయిదా



ఢిల్లీ

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణ గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకంపై తాత్కాలికంగా స్టేవిధించింది. గతంలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు - మిగతా3లో

# గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాల కంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటరుకు ప్రయోజకరంగానే ఉందని వ్యాఖ్యానించింది. ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం ఆధార్ మినహా అనేక డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవడాన్ని గుర్తుచేసింది. "గతంలో రాష్ట్రంలో నిర్వహించిన సమ్మరీ రివిజన్‌లో ఏడు ధ్రువపత్రాలను మాత్రమే అనుమతించారు. ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి



తీసుకుంటున్నారు" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దీనితో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ అవి అందరికీ అందుబాటులో లేవన్నారు. ఇందుకు పాస్‌పోర్టును ఉదహరించిన ఆయన.. రాష్ట్రంలో కేవలం ఒకటి, రెండు శాతం మంది దగ్గర మాత్రమే ఇవి ఉన్నాయన్నారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. రాష్ట్రంలో 36లక్షల మంది పాస్‌పోర్టు కలిగి ఉన్నారని, ఇది మంచి సంఖ్య మాదిరిగానే కనిపిస్తోందని అభిప్రాయపడింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ పేర్కొన్నారు.

ఇదే అంశంపై ఆగస్టు 12న వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. పౌరసత్వానికి సాక్ష్యాలుగా ఆధార్, ఓటరు ఐడీ కార్డులను పరిగణనలోకి తీసుకోలేమన్న ఈసీ వాదనలతో ఏకీభవించింది. వీటిని బలపరిచే మరికొన్ని పత్రాలూ ఉండాలని.. అయితే, దీనిని స్వతంత్రంగా పరిశీలించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఎన్నికల సంఘానికి ఈ అధికారం ఉందా అన్న అంశాన్ని మొదటగా నిర్ణయించాలని పేర్కొంది.

# నాడు సోనియా పేరు ఓటరు లిస్టులో ఎలా చేరింది? రాహుల్‌కు బీజేపీ కౌంటర్

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై పలు ప్రశ్నలు లేవనెత్తుతుండగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)దీనికి కౌంటర్ వేసింది. రాహుల్ తల్లి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ భారత పౌరురాలు కావడానికి ముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరును ఎలా చేర్చారని ప్రశ్నించింది. భారత ఓటర్ల జాబితా విషయంలో నాడు సోనియా గాంధీ చేసిన ప్రయత్నం ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టమవుతోంది. అందుకే అనర్హులు, అక్రమ ఓటర్లను క్రమబద్ధీకరించడంపై రాహుల్‌కున్న వ్యతిరేకత ఇప్పుడు బయటపడుతోందంటూ బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరు తొలుత 1980లో ఓటర్ల జాబితాలో కనిపించింది . ఆమె భారతీయ పౌరురాలు కావడానికి మూడేళ్ల ముందే ఇది జరిగింది. అప్పటికి ఆమె ఇటాలియన్ పౌరసత్వాన్ని కలిగివున్నారు. ఆ సమయంలో గాంధీ కుటుంబం సఫ్దర్‌జంగ్ రోడ్డులోని నాటి ప్రధాని ఇందిర అధికారిక నివాసంలో ఉండేది. ఆ చిరునామాలో నమోదు చేసుకున్న ఓటర్లుగా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ,మేనకా గాంధీ పేర్లున్నాయి. 1980లో న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గం ఓటర్ల జాబితాను సవరించారు. ఈ సవరణ సమయంలో, సోనియా గాంధీ పేరు పోలింగ్



స్టేషన్ 145లో సీరియల్ నంబర్ 388లో జతచేశారు. అయితే ఆమె పౌరసత్వం విషయంలో పలువురి నుంచి వ్యతిరేకత వచ్చిన దరిమిలా ఆమె పేరు జాబితా నుండి తొలగించారు. 1983లో జరిగిన ఓటర్ల జాబితాల సవరణలో, సోనియా గాంధీ పేరు పోలింగ్ స్టేషన్ 140లోని సీరియల్ నంబర్ 236లో నమోదయ్యింది. ఇది 1983 జనవరి ఒకటిన జరిగింది. ఆమెకు 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం లభించిందని మాల్వియా తెలిపారు. భారత పౌరసత్వం లేకుండానే సోనియా గాంధీ పేరు రెండుసార్లు ఓటర్ల జాబితాలోకి ప్రవేశించిందని ఆయన ఆరోపించారు.

# అమితాబ్ పరువు తీస్తోంది.. సిగ్గులేని మనిషి : జయపై కంగన ఫైర్

సమాజ్‌వాదీ పార్టీ , రాజ్యసభ ఎంపీ జయాబచ్చన్‌పై హిమాచల్ ప్రదేశ్‌లోని మండికి చెందిన బీజేపీ ఎంపి కంగనా రనౌత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో తనతో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని బచ్చన్ తోసేస్తున్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో కంగనా ఆమెపై తీవ్ర విమర్శలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జయాబచ్చన్ వీడియోను షేర్ చేస్తూ ఇలా కాబెంట్ చేసింది. "అత్యంత చెడిపోయిన, విశేషాధికారం కలిగిన మహిళ" అని అంటూ విమర్శలు గుప్పించింది. అంతేకాదు భర్త అమితాబ్ బచ్చన్ మర్యాదను మంట గలుపుతోందంటూ వ్యాఖ్యానించింది. "ఆమె అమితాబ్ బచ్చన్ భార్య కాబట్టి ప్రజలు ఆమె కోపతాపాలను/అర్థంలేని తనాన్ని సహించారు. సమాజ్‌వాదీ పార్టి కోడిపుంజులా పందెంకోడిలా, ప్రవర్తింస్తోందంటూ ఎద్దేవా చేస్తే, ఎంత అవమానం, సిగ్గుచేటు" అని కంగనా మండిపడింది. ప్రస్తుతం కంగనా వ్యాఖ్యాలు నెట్టింట చర్చకు దారి తీశాయి. గతంలో జయాబచ్చన ఇలాంటి విమర్శలొచ్చిన సందర్భంలో కంగనా వెనకేసుకొచ్చింది. నిజం చెప్పాలంటే..ఆమె కోపిష్టిమనిషే కానీ అదే సమయంలో ఆమె గొప్ప వ్యక్తి అంటూ జయాను తెగ పొగిడేసింది. 1970లలో ఆమె సినీరంగంలో రాణించారని, సినీ పరిశ్రమలో అత్యంత గౌరవప్రదమైన మహిళల్లో ఒకరు అంటూ జయను కంగనా ప్రశంసించింది. సెల్ఫీ కోసం ఆశతో వచ్చిన అభిమానిని తోసేసి ఏం



చేస్తున్నావ్ (క్యా కర్ రహే హై ఆప్?) అంటూ ఆగ్రహం? వ్యక్తం చేసి పక్కకు నెట్టేశారు.దీంతో సదరు వ్యక్తి సారీ చేప్పారు. ఈ అనూహ్య పరిణామానికి అక్కడున్నవారంతా హతాశులైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట్ హల్‌చల్ చేసింది. సింపుల్‌గా సెల్ఫీ వద్దు అంటే సరిపోయేది.. కానీ అతణ్ణి చేత్తో నెట్టివేయడం దారుణం అంటున్నారు. కొంతమంది యాటిట్యూడ్ అంటూ జయాబచ్చన్‌ను విమర్శించగా, మరి కొందరు జయ ప్రవర్తనను సమర్థించారు కూడా.

# 20 ఏళ్లకే దేశానికి అధ్యక్షుడు..! కట్‌చేస్తే..

నిండా 25 ఏళ్లు లేవు కానీ ఓ దేశానికి అధ్యక్షుడిగా పాలిస్తున్నాడు . అది కూడా స్వయం ప్రకటిత దేశం. ఆ దేశానికి స్వంతంగా జెండా, కేబినేట్, స్వంత కరెన్సీ కూడా ఉంది. ఇదంతా ఎక్కడ..? అంత చిన్న వయసులోనే అధ్యుకుడైన ఆ టీనేజర్ ఎవరు అంటే..?.. స్వయం ప్రకటిత దేశానికి అధ్యుడిగా ఉన్న ఆ వ్యక్తి డేనియల్ జాక్సన్. బ్రిటన్‌కి చెందినవాడు, ఆస్ట్రేలియా మూలాలు ఉన్న వ్యక్తి. ఆ దేశం పేరు ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ వెర్డిస్ అత్యంత ఆసక్తికర విషయం ఏంటంటే 18 ఏళ్ల వయసులోనే సొంతంగా ఓ దేశాన్ని క్రియేట్ చేసి తానే అధ్యక్షుడిగా ఉండాలని కలలు కనేవాడట. అలా క్రొయేషియా, సెర్బియా దేశాల మధ్య ఉన్న వివాదాస్పద భూమిని తన రాజ్యంగా ఎంచుకుని స్వయం ప్రకటిత దేశంగా మార్చాడు. వృత్తి రీత్యా డిజిటల్ డిజైనర్, గేమింగ్ ఫ్లాట్‌ఫామ్ రోబ్లాక్స్‌లో వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించి వేతనం పొందేవాడు. అలాంటి ఈ వ్యక్తి ఈ వెర్రీ ఆలోచనతో మే 30, 2019న ఆ రెండు దేశాల మధ్య ఉండే వెర్రిస్ అనే ఈ వివాదాస్పద భూమిని స్వతంత్ర రిపబ్లిక్ దేశంగా ప్రకటించాడు. డానుబే నది ఒడ్డున దాదాపు 125 ఏకరాల్లో ఈ దేశం ఉంది. ఈ దేశానికి స్వంత జెండా, కేబినేట్, స్వంత కరెన్సీతో సహా సుమారు 400 మంది రిజిస్టర్ పౌరులు కూడా ఉండటం విశేషం. ఈ చిన్న దేశాన్ని స్థానికంగా 'పాకెట్ త్రీ' అని కూడా పిలుస్తారు.




ఊహకందని విధంగా నిర్బంధం, బహిష్కరణ..

హాయిగా అధ్యక్షుడి సాగిపోతున్న డేనియల్‌కి అక్టోబర్ 2023లో క్రొయేషియా దేశం నుంచి ఊహించని షాక్ తగిలింది. ఆ చిన్న దేశంలోని ఉంటున్న కొందరు స్థిరనివాసులను, ఆ దేశ అధ్యక్షుడిగా చెప్పుకునే డేనియల్‌ని క్రోయేషియా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడిని దేశం నుంచి బహిష్కరించారు. ఇంత జరిగినా డేనియల్ తన చిన్న దేశాన్ని రిమోట్‌గా నడుపుతూనే ఉన్నాడు. క్రొయేషియా తనను జాతీయ భద్రతకు ముప్పు అని చెప్పి.. బహిష్కరించారని చెబుతున్నాడు డేనియల్. అంతేగాదు తాను ఏదోలా క్రోయేషియా దేశంతో శాంతియుతంగా ఒప్పందం చేసుకుని..ఈ చిన్న దేశాన్ని అధికారికంగా ప్రకటించేలా చేస్తానని నమ్మకంగా చెబుతున్నాడు. ఆ చర్చలు సఫలమై తన దేశం అధికారికంగా ప్రకటించబడిన వెంటనే తాను అధికారం నుంచి తప్పుకుంటానని కూడా అంటున్నాడు. తానొక సాధారణ పౌరుడిగానే ఉంటానని చెబుతున్నాడు. అదీగాక ఇది తాను సృష్టించిన దేశమే కాబట్టి దీన్ని చూసి గర్విస్తుంటానని, తనకు అదే చాలని గొప్పగా చెబుతున్నాడు డేనియల్.

ఈ చిన్న దేశంలో పౌరసత్వం కోసం..

ఇక డేనియల్ సృష్టించిన ఈ దేశానికి పౌరుడిగా మారాలంటే..వైద్యం లేదా పోలీసింగ్ అనుభవం వంటి నైపుణ్యాలు ఉంటే చాలట. దెబ్బకు సులభంగా ఆ దేశ పౌరసత్వం లభించేస్తుందట. అలాగే తమ దేశానికి చేరుకోవడానికి ఏకైక మార్గం క్రొయేషియా నగరం ఒసిజెక్ నుంచి పడవ మార్గం ద్వారా చేరుకోవాలట.

## నా ప్రాణానికి ప్రమాదం..



వీర్ సావర్కర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలైంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది పుణేలో ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని పిటిషన్‌లో న్యాయవాది మిలింద్ పవార్ పేర్కొన్నారు. బీజేపీ నేత ఆర్‌ఎన్ బిట్టు రాహుల్ గాంధీ 'ఉగ్రవాది' అని సంబోధించారు. మరో బీజేపీ నేత తర్వింద్ మార్వా సైతం బహిరంగంగానే బెదిరింపులకు దిగిన విషయాన్ని ప్రస్తావించారు. రాహుల్ గాంధీ సరిగ్గా నడుచుకోవాలని.. లేకపోతే ఆయనకు అమ్మమ్మకు పట్టిన గతేపడుతుందని హెచ్చరించారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సాత్కకి సావర్కర్, గాడ్సే కుటుంబాలతో ఉన్న సంబంధాన్ని సైతం ప్రస్తావించారు. ఫిర్యాదుదారుడి వంశపారంపర్యత, ప్రస్తుత రాజకీయ వాతావరణంతో ముడిపడి ఉన్న హింసాత్మక, రాజ్యాంగ వ్యతిరేక ధోరణులను దృష్టిలో ఉంచుకుని, వినాయక్ సావర్కర్ భావజాలాన్ని విశ్వసించే వ్యక్తుల వల్ల రాహుల్ గాంధీకి హాని జరుగవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావరించారు. మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలని కోరారు. కేసు వివరాల్లోకి వెళితే.. 2023 మార్చిలో రాహుల్ గాంధీ లండన్‌లో చేసిన ప్రసంగం సావర్కర్‌ని అవమానించేలా ఉందంటూ సాత్యకి సావర్కర్ 2025 జనవరిలో పుణే కోర్టులో పరువు నష్టం కేసును వేశారు. సావర్కర్‌తో పాటు మరికొందరు కలిసి ఓ ముస్లిం వ్యక్తిని కొట్టడం ఆనందంగా భావించారని రాహుల్ తన ప్రసంగంలో పేర్కొన్నారంటూ సాత్యకి ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు సావర్కర్ గౌవవానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. సావర్కర్ తన రచనల్లో అలాంటివేమీ పేర్కొనలేదన్నారు. ఐపీసీ సెక్షన్ 500 కింద రాహుల్‌ను దోషిగా నిర్ధారించాలని.. 377 సీఆర్పీసీ కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కేసును కోర్టు సెప్టెంబర్ 10న విచారించనున్నది.

## ట్రంప్ టారిఫ్‌ల వేళ..
## మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్



**ఇంటర్నెట్ డెస్క్:** పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని..లేదంటే అధిక పన్నులు విధిస్తామని అమెరికా భారత్‌పై బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు జరపనున్నట్లు సమాచారం. కాగా జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ ప్రస్తుతం మాస్కో పర్యటనలో ఉన్నారు. భారీ సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ...రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులువేస్తోంది. ఇందులో భాగంగానే భారత ప్రధాని మోదీ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక బంధం బలోపేతంతో పాటు పెట్టుబడులు, వాణిజ్యం, ఆర్థిక విషయాలపై చర్చించుకున్నారని దిల్లీ, మాస్కోల నుంచి విడివిడిగా విడుదలైన అధికారిక ప్రకటనలు తెలిపాయి. ఉక్రెయిన్‌తో ఘర్షణ తాజా పరిస్థితిని పుతిన్ వివరించగా శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న తన సూచనను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివర్లో భారత్ పర్యటనకు వచ్చే పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నట్లు రాసుకొచ్చారు. మరో వైపు 15వ తేదిన పుతిన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవ్వనున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు, ఉక్రెయిన్‌తో యుద్ధం, వాణిజ్య ఒప్పందాలు మొదలైన విషయాలపై వీరిరువురు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొనే అవకాశముంది.

## స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్‌కు షాక్ ఇచ్చిన విద్యార్థిని.. ఆమె ఏం చేసిందంటే?



చెన్నై: యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న తమిళనాడు గవర్నర్‌కు విద్యార్థిని షాక్ ఇచ్చింది. వేదికపై ఉన్న ఆయనను దాటి వెళ్లింది. గవర్నర్ చేతుల మీదుగా కాకుండా వైస్ ఛాన్సలర్ నుంచి డిగ్రీని అందుకున్నది. డీఎంకే నేత భార్య అయిన ఆ విద్యార్థిని చర్యకు సంబంధించిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బుధవారం తిరునెల్వేలిలోని మనోన్మణియం సుందరనార్ విశ్వవిద్యాలయం (ఎంఎస్‌యు) 32వ స్నాతకోత్సవ వేడుక జరిగింది. గవర్నర్ ఆర్‌ఎన్ రవి నుంచి డిగ్రీలు అందుకునేందుకు విద్యార్థినులు బారులు తీరారు. ఆయన చేతుల మీదుగా డిగ్రీ పట్టా స్వీకరించారు. కాగా, విద్యార్థిని జీన్ జోసెఫ్ అందరిని ఆశ్చర్యపరిచింది. వేదికపై ఉన్న గవర్నర్ రవిని దాటి ముందుకు వెళ్లింది. ఆయన చేతుల మీదుగా కాకుండా గవర్నర్ పక్కన ఉన్న వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్ నుంచి డిగ్రీ పట్టా స్వీకరించింది. ఆ తర్వాత గవర్నర్ వైపు తిరిగి ఆయనకు ధన్యవాదాలు చెప్పింది. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం, గవర్నర్ ఆర్‌ఎన్ రవి మధ్య పెండింగ్ బిల్లులతోపాటు పలు అంశాలపై విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో డీఎంకే నాగర్‌కోయిల్ డిప్యూటీ సెక్రటరీ ఎం రాజన్ భార్య అయిన పీహెచ్డీ విద్యార్థిని జీన్ జోసెఫ్ ఇలా వ్యవహరించింది. గవర్నర్ చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందుకునేందుకు ఆమె తిరస్కరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# అంగరంగ వైభవంగా కార్మెల్ డిగ్రీ కళాశాల ప్రారంభం







**మీ పిల్లలని పలక బలపంతో చేర్పించండి...**
**డిగ్రీ పట్టాతో తీసుకువెళ్ళండి...**
**విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి**
**మంత్రి వివేక్ వెంకట స్వామి**

**మందమర్రి,ఆగస్టు13(సూర్యరేఖ)**మందమర్రి పట్టణంలో నూతనంగా నిర్మించిన కార్మెల్ డిగ్రీ కళాశాలను బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. కార్మెల్ విద్యాసంస్థల డైరెక్టర్ ఫాదర్ జెవిఆర్ రెక్స్ ఎస్ జె అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక ఉపాధి,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,హైదరాబాద్ ఆర్చ్ బిషప్ కార్డినల్ పూల అంటోనీ,అదిలాబాద్ బిషప్ ప్రిన్స్ ఆంథోనీ,బిషప్ జోసెఫ్ కున్నాథ్ కార్మెల్ అకాడమీ,ఫాదర్ జీజో ఫాదర్స్ సాఫిన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభించారు.63 సంవత్స రాల క్రితం ప్రారంభమైన కార్మెల్ పాఠశాల ఎంతోమందికి ఉన్నత చదువులు అందించి,వేలాది మంది విద్యార్థుల భవితకు బాటలు వేసింది. దినదినాభివృద్ధి చెందుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో పదిహేను సంవత్సరాల క్రితం పాఠశాల ఆవరణలో జూనియర్ కాలేజీ ప్రారంభించి నామమాత్రపు ఫీజులతో నిష్ణాతులైన అధ్యాపకులచే అన్ని వర్గాల విద్యార్థులకు సమగ్రమైన విద్యా బోధన అందించి అరుదైన గుర్తింపు పొంది పట్టణంలోనే ఆదర్శంగా నిలిచింది.పాఠశాల నుండి ప్రారంభించిన ప్రస్థానం అదే ఒరవడితో విస్తరిస్తూ మరో మైలు



రాయిని అధిగమించి నేడు సువిశాల స్థలంలో అదే పాఠశాల ఆవరణలో నిర్మించిన నూతన భవనంలో సకల సౌకర్యాలతో డిగ్రీ కళాశాలను ప్రారంభించింది.కళాశాలలో సకల సౌకర్యాలతో పాటు దూర ప్రాంత విద్యార్థుల కోసం కళాశాల ఆవరణలోనే హాస్టల్ వసతి,ఆధునిక ప్రయోగశాలలు,సువిశాల క్రీడ మైదానం,అనేక కోర్సులతో నాణ్యమైన ఆధునిక డిజిటల్ విద్యా బోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు సిద్ధమైంది.పిల్లలకి ఆస్తులు కాదు నాణ్యమైన విద్యను అందించండి,వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు మా చదువుల కోవెల కార్మెల్ విద్యాసంస్థలో మీ పిల్లలని పలక బలపంతో చేర్పించండి...డిగ్రీ పట్టా (గ్రాడ్యుయేట్)తో తీసుకు వెళ్ళండి అనే కళాశాల నినాదం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.మంత్రి వివేక్ మాట్లాడుతూ..గత 63 సంవత్సరాల నుండి కార్మెల్ విద్యాసంస్థలు పిల్లలకు విద్యను బోధిస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడం జరిగిందని,దూర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్ళకుండా అందుబాటులోకి ఇప్పుడు మందమర్రి పట్టణంలోని కార్మెల్ డిగ్రీ, వొకేషనల్ కళాశాల ఏర్పాటు చేసిన కార్మెల్ విద్యా సంస్థలను అభినందించారు.విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించడానికి డిగ్రీ చాలా అవసరమని విద్యార్థులకు స్కాలర్షిప్ ద్వారా ఉచిత విద్యని బోధిస్తూ అధునాతన ల్యాబ్ లతో పాటు హాస్టల్ సౌకర్యం అందిస్తున్న కార్మెల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యకు ప్రాముఖ్యతని ఇస్తూ పదివేల టీచర్ల పోస్ట్ లను భర్తీ చేయడం జరిగిందని,దానితో పాటు చెన్నూరు నియోజకవర్గంలోని సోమనపల్లిలో రెండువందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.సుమారు పది కోట్లతో జిల్లా కలెక్టర్ మేం ఇద్దరం కలిసి మారుమూల ప్రాంతాల్లో ఉన్నా పాఠశాలకు మరమ్మతులు,టీచర్లను భర్తీ చేస్తూ విద్యకు సంబంధించి ప్రజలు చదువుల కోసం ఎక్కువ ఖర్చులు చేస్తూ ఇబ్బంది పడకుండా ఉండాలనే దృడసంకల్పంతో ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పనగంటి సతీష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు,ఎసిపి రవికుమార్ సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**నిజామాబాద్ :** పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పా లన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెం డు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారిం ది. పల్లెల్లో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారాయి. వీధుల్లో చిన్న గుంత ఏర్పడినా పూడ్చేవారే కరువయ్యారు.ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నది. ఈగలు, దోమల బెడద పెరిగి వ్యాధులు వి జృంభిస్తున్నాయి. పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగి యడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బంది కరంగా మారింది.గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి మండలంలో ప్రత్యేకాధి కారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది.పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. గ్రామాల్లో, పలుచోట్ల వీధి దీపాలు చాలా రోజుల నుంచి వెలగడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో, పల్లె, పట్టణ ప్రగతి పేరిట ప్రతినెలా జిల్లాకు రూ.12 కోట్ల నుంచి రూ.16 కోట్లు ఇచ్చి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది.గ్రామాలకు కేంద్రం నిధులు ఇచ్చినా ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆపలేదు. దాంతో రాష్ట్రంలోని పల్లెలు కొత్త రూపు సంతరించుకు న్నాయి. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు దారుణంగా మారాయి.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పద్దెనిమిది నెలలు దాటినా ఇటు రాష్ట్రం నుంచి అటు కేంద్రం నుంచి పంచాయతీల కు నిధులు రావడం లేదు. ఇటీవల కాంగ్రెస్ సర్కారు ఎంతో ఆర్భాటంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం నిర్వహించినప్పటికీ నయాపైసా ఇవ్వకపోవడంతో తూతూ మంత్రంగా జరిగిపోయింది. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా మురికి గుంతలు, చెత్తా చెదారంతో నిండిన వీధులు, పెరుగుతున్న పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా గ్రామ పంచాయతీలకు నెలనెల రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమ



కాకపోవడంతో జీపీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించే వారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉంది సర్పంచుల పదవీ కాలం పూర్తయిన తర్వాత పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై పడింది. జిల్లాలోని ఆయా పంచాయతీల్లో సెక్రటరీలు చేసిన అప్పులు ఒక్కొక్కరివి రూ.50 వేల నుంచి రూ. లక్షల వరకు ఉన్నట్లు సమాచారం.ప్రభుత్వం ఇటీవల ఉద్యోగుల బదిలీలకు జీఓ తీసుకురావడంతో ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పంచాయతీ సెక్రటరీలు కూడా తమ అర్హతను బట్టి ఎక్కడి వెళ్లాలో వెతుక్కునే పనిలో, పడి బదిలీ అయ్యారు. మరోపక్క బదిలీ అయినా సెక్రటరీలు తాము ఖర్చులు చేసిన బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు సెక్రటరీలు మదనపడుతున్నారురోజు వారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందడం లేదు. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతున్నాయో, ఎప్పుడు ఆరిపోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే పరిష్కరించేవారని,ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందనిప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల బాగోగులు ప్రజా ప్రభుత్వ పాలనలో బాగుపడాలి. అంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రత్యేక అధికారుల పాలన నుండి స్థానిక సర్పంచ్ల పాలనలోకి చేరితే అధికారులకు ప్రజలకు సమన్వయంగా ఉంటుందని స్థానిక గ్రామ ప్రజలు పలువురు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో పరిపాలన కొనసాగుతుందని ప్రభుత్వం నుండి సమయానికి నిధులు రాకపోవడంతో కొన్ని సందర్భాలలో తమ చేతి నుండి డబ్బులు ఖర్చు చేసి గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు చెత్త ట్రాక్టర్లు గాని త్రాగునీటి సమస్యకు గ్రామాలు గ్రామాలలో మోటార్ల రిపేర్ లు, పైప్ లైన్ మరమ్మత్తులు, వీధి దీపాలకు, పలు సమస్యలకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారే చేతి నుంచి డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన తర్వాత తీసుకోవడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.c

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సింగరేణి ఆధ్వర్యంలో మాదకద్రవ్య విముక్త భారత్



**మందమర్రి,ఆగస్టు13(సూర్యరేఖ)** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న చైతన్య కార్యక్రమాలలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం “మాదకద్రవ్య విముక్తభారత్ “ కారక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఇప్పుడు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలను యువతకే కాకుండా పిల్లలకు కూడా అలవాటు చేస్తూ కొన్ని సమాజ వ్యతిరేక దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయని,దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని,మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అందరూ కలిసి మత్తు పదార్థాల వ్యతిరేక ప్రతిజ్ఞను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్,వివిధ విభాగాల అధికారుల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక



**మందమర్రి,ఆగస్టు13(సూర్యరేఖ)** 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ఏరియా నుంచి 12 మంది ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్టు మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు.కాసిపేట -1 (ఎన్ సిడబ్ల్యూఏ) కోల్ కట్టర్ పొలవేని అంకులు బెస్ట్ సింగరేణియన్ గా కొత్తగూడెం ఏరియాలోని ప్రకాశం స్టేడియంలో జరగబోయే వేడుకలలో సంస్థ సి ఎండీ బలరాం చేతులమీదుగా ఘన సన్మానంతో పాటు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.శాంతిఖని గని హెడ్ ఓవర్ మేన్ బి శ్రీనివాస్,శాంతిఖని జనరల్ అసిస్టెంట్ షేక్ ఇస్మాయిల్,కాసిపేట-1 గని టెండల్ బియ్యాల వెంకటేశం,కన్నోజు నాగేశ్వరరావు,సీనియర్ మైనింగ్ సర్దార్ కాసిపేట-1,కట్ట ఉదయ్ మోహన్ ఫిట్టర్ కాసిపేట-2,ఆర్ తిరుపతి జనరల్ అసిస్టెంట్ కాసిపేట-02,మురుకుంట్ల మల్లేష్ కోల్ కట్టర్ కేకే,కడలి సత్యనారాయణ ఎస్ డీఎల్ ఆపరేటర్ కేకే -5,పూసల ప్రకాష్ ఈపి ఆపరేటర్ కేకే ఓసిపి,కవటం సురేష్ ఎలక్ట్రీషియన్ కేకే ఓసిపి,రాపోలు శ్రీనివాస్ వెల్డర్ ఆర్కేపి సిహెచ్ పి,వీరికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ చేతుల మీదుగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.

## మాదక ద్రవ్యాలను నిరోదించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**



**జగిత్యాల :** మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు .అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో శశికళా,డీసీఆర్బీ,ఎస్బీ,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరీఫ్ అలీ ఖాన్, రఫిక్ ఖాన్,ఆర్ఐ లు కిరణ్ కుమార్, సైదులు,ఇతర పోలీసు అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ధ్వజ స్థంభ పునఃప్రతిష్ఠ మహోత్సవానికి ఆహ్వానం



**రామకృష్ణాపూర్,ఆగస్టు13(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ శ్రీ విజయ గణపతి దేవాలయంలో అపూర్వ విశ్వశాంతి గణపతి రుద్ర సహిత నవ చండీ యాగము-కుంభాభిషేకం 14 నుంచి 18 వ తేదీ వరకు వరుసగా ఐదు రోజులు దైవ కార్యక్రమాలు నిర్వహించారు.చివరి రోజు సోమవారం మహిళా భక్తులచే కుంకుమ పూజ కార్యక్రమాలు,ధ్వజ స్థంభం పున ప్రతిష్ట అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడునని దేవాలయ అధ్యక్షులు గాదిరాజు కృష్ణమూర్తి శర్మ,విజయ గణపతి దేవాల య కమిటీ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గతంలో 37 సంవత్సరాల క్రితం మహా చండీయాగం నిర్వహించడం జరిగిందని అప్పుడు ఏర్పాటు చేసుకున్న ధ్వజస్తంభం కొంత పక్కకు వంగడం జరిగిందనీ,అందుచేత దాతల విరాళాలతో ఏకశిలతో నూతనంగా ధ్వజ స్థంభం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశీ మందమర్రి ఏరియా జిఎం జి.దేవేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని రామకృష్ణాపూర్ పట్టణవాసులు అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**వచ్చే 72 గంటలు అప్రమత్తం..**

**నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఆగస్టు13(సూర్యరేఖ)**భారీ వర్షాల నేపథ్యంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.మూడు,నాలుగు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిందని,అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుంచి బయట రావద్దని ఆయన సూచించారు.జలాశయాలు,చెరువులు,కుంటలను చూడడానికి వెళ్లకూడదని అన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని,తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫర్స్ తాకవద్దని సూచించారు.వరదనీరు నిలిచిపోవడం,చెట్లు కూలిపోవడం వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సర్కిల్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.రోడ్లపై నీటితో నిండిన గుంటలు,జారిపడే ప్రమాదం ఉన్నందున వాహనదారులు డ్రైవింగ్‌లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.వాటర్ వర్క్స్,ఎలక్ట్రికల్,శానిటేషన్ తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే,ఓపెన్ నాలాలు పొంగి సమీప కాలనీలు, ఇండ్లలోకి వరదనీరు చేరకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రధాన రోడ్లతో పాటు బస్తీలు,కాలనీల్లో వర్షపు నీరు నిల్వకుండా సాఫీగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. జీహెచ్ఎంసీ,వాటర్ వర్క్స్ ఎలెక్ట్రికల్ శానిటేషన్ తదితర అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే పిర్యాదులపై సంబంధిత క్షేత్రస్థాయిలోని అధికారులకు తక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఓపెన్ నాలాలు పొంగి వరదనీరు సమీపంలోని కాలనీలు,ఇండ్లలోకి చేరకుండా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ప్రధాన రోడ్లతో పాటు కాలనీలు బస్తీలలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా,సాఫీగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రానున్న 24 గంటల్లో భారీ వర్షాల పడే అవకాశం ఉంది..

**తహశీల్దార్ రజనీకుమారి**



**రామాయంపేట,ఆగస్టు13(సూర్య రేఖ)** రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి రామాయంపేట మండలంతో పాటు పట్టణంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల తహశీల్దార్ రజనీకుమారి తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అవసరం లేని పరిస్థితుల్లో ఎవరూ బయట తిరగకూడదని ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు,తీగలను తాకరాదని సూచించారు.అదేవిధంగా అంగన్వాడీ,ఆశా వర్కర్లు,పంచాయతీ సెక్రటరీలు విద్యుత్ శాఖ సిబ్బంది వంటి సంబంధిత అధికారులు జాగ్రత్తగా ఉండి ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించా రు.భారీ వర్షాల సమయంలో ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## కోనాపూర్‌లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ.. ప్రజల్లో ఆనందం..



**రామాయంపేట,ఆగస్టు13(సూర్య రేఖ)**రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కార్డు లేని నిరుపేదలకు,కొత్తగా పెళ్లయిన వారికి,పుట్టిన పిల్లల పేర్లతో సహా లబ్ధిదారు లందరికీ రేషన్ కార్డులు మంజూరు చేశారు.గత పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారందరికీ ఈ సదుపాయం లభించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి సిద్ధిరాములు,గ్రామ అధ్యక్షులు గడ్డం సురేష్,గ్రామ యూత్ అధ్యక్షులు మామిడి సతీష్,మంద నర్సింలు,డీలర్ బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బొక్కలగుట్ట వద్ద రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి





**రామకృష్ణాపూర్,ఆగస్టు13(సూర్యరేఖ)** మందమర్రి పట్టణానికి చెందిన సాయి వెంకటేష్ (28) సింగరేణి ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మందమర్రి గాంధీనగర్ లో నివాసం ఉంటున్న సాయి వెంకటేష్ మంగళవారం రాత్రి తన బైక్ మీద పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్లి,పని అనంతరం అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణంలో వస్తుండగా మార్గమధ్యంలో 9 గంటల ప్రాంతంలో బొక్కలగుట్ట వద్ద గల జాతీయ రహదారి రోడ్డు దగ్గర గల గాంధారి మైసమ్మ దేవాలయం వద్ద ఆగి ఉన్న లారీనీ ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు.లారీ డ్రైవర్ అజాగ్రత్తగా ఎలాంటి ఇండికేటర్ లైట్లు వేయకుండా లారీ రోడ్డు మీద ఆపగా ఆ లారీనీ ఢీ కొట్టడంతో తీవ్రగాయాలు అయ్యాయి.దీంతో అతన్ని మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా చికిత్స పొందుతూ చనిపోయాడని,మృతుని బావ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## వారంలో ఇందిరమ్మ ఇల్లు బిల్లు..

**సంతోషంలో లబ్ధిదారులు**



**ఆందోల్,ఆగష్టు13(సూర్య రేఖ):** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మైబత్పూర్ లో గల ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇల్లు బెస్మెంట్ బిల్లు కట్టిన వారంలోనే బిల్లు మంజూరైంది.మైబత్పూర్ గ్రామంలో మచుకూరి కృష్ణకు ఇల్లు మంజూరు కావటంతో కృష్ణకు బేస్మెంట్ బిల్లు వారం తిరగకముందే వచ్చింది.దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు హృదయపూ ర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే మైబాత్పూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వెంకట్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీ అని,ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు భూములను సీలింగ్ పట్టాలను,అసైన్మెంట్ పట్టాలను,ఇనాం పట్టాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.దిగవంత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో కూడా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని లేని పోని మాటలు బిఆర్ఎస్ వారు మాట్లాడవద్దని హితువు పలికారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాలు తప్ప చేసింది ఏముందని మండిపడ్డారు.

## వర్షాల నేపథ్యంలో రామంతాపూర్ డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రామంతాపూర్ డివిజన్ ఓకార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**



**ఉప్పల్,ఆగస్టు13(సూర్య రేఖ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులు 72 గంటల పాటు కురువనున్న భారీ వర్షాలకు ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ డివిజన్ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రామంతాపూర్ డివిజన్‌లోని మూసి పరవాహక ప్రాంత ప్రజలులోతట్టు ప్రాంతాలైన వివేకానంద నగర్,శాంతినగర్ కాలనీవాసులు జాగ్రత్తగా ఉండాలని,ఆయా ప్రాంతాల లో డ్రైనేజీ పనులు జరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.ఈ ప్రాంతాల ద్వారా వెళ్లే విద్యార్థులు వాహనదారులు అవసరం ఉంటేనే కానీ బయటికి వెళ్లాలి కానీ లేకుంటే ఇంట్లోనే ఉండాలని ఆమె ప్రజలకు వివరించారు.

## విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన విద్యను అందించాలి

**చేగుంట ఎంఈఓ నీరజ**



**చేగుంట,ఆగస్టు13(సూర్యరేఖ)** చేగుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఎంఈఓ నీరజ మాట్లాడుతూ. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని అన్నారు.జిల్లా స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లారెడ్డి,అమర్ శేఖర్ రెడ్డి,ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి రాంనగర్ బ్రిడ్జిపై వరద.. నిలిచిన రాకపోకలు





### వివరాలు తెలిపిన బెల్లంపల్లి బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్

**బెల్లంపల్లి,ఆగస్టు13 (సూర్యరేఖ)** బెల్లంపల్లిలోని రాంనగర్ బ్రిడ్జిపై గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది.దీంతో రాంనగర్ కాలనీవాసులకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంపై కాలనీ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి వర్షాకాలంలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోందని, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని బీఆర్ఎస్ తరపున కోరుతున్నామని,ప్రజల హక్కుల కోసం వారి వెంట మేముంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వేవేలు విజయ్ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి న్యూవీకర్ సెక్షన్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి..



**రాజేంద్రనగర్,ఆగస్టు13 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ లోని శివరాంపల్లి వీకర్ సెక్షన్ విద్యానగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ,మంచినీరు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు.కాలనీ ఏర్పాటై దశాబ్దాలు గడుస్తున్న కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అలాగే మంచినీటి ఎద్దడి సమస్య ఉందని,మంచి నీటిని అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పొంగుతున్న డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా విద్యానగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ,మంచినీరు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వారిలో పడమటి శ్రీధర్ రెడ్డి,మాడూరి ప్రభాకర్ రెడ్డి,జీవన్ దాస్,దాసరి రమేష్,నర్సింగ్ రావు,లు ఉన్నారు.

## పంచముఖి హనుమాన్ ఆలయంలో గణపతి హెూమం..



**కామారెడ్డి,ఆగస్టు13(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పంచముఖ హనుమాన్ ఆలయంలో సంకష్టహర చతుర్దశిని పురస్కరించుకొని బుధవారం శ్రీలక్ష్మీగణపతి హెూమం నిర్వహించారు.ఆలయ అర్చకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యుడు మాజీ కౌన్సిలర్ కాళ్ల గణేష్ కమిటీ చైర్మన్,తో పాటు ఇతర సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

# బెల్లంపల్లి రామ్ నగర్ బ్రిడ్జి సందర్శించిన కలెక్టర్




**లోతట్టు ప్రాంతాల పరిశీలన..**

**బెల్లంపల్లి,ఆగస్టు13(సూర్యరేఖ)** రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు జలమయమైన బెల్లంపల్లిలోని లోతట్టు ప్రాంతాలను, రాంనగర్ బ్రిడ్జి పరిసరాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ రమేష్,వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు,లు పరిశీలించారు.వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున బ్రిడ్జి వైపు వెళ్లవద్దని వారు ప్రజలను కోరారు.విద్యుత్ పరికరాలతో జాగ్రత్తగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు లేదా మున్సిపల్ కమిషనర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.త్వరగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే



**కామారెడ్డి,ఆగస్టు13(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గ బిక్నూర్ మండలం బాగృతిపల్లి గ్రామం ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలను స్థానిక శాసనసభ్యులు కటిపల్లి వెంకట రమణారెడ్డి విజిట్ చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం పెడుతున్నారా మరుగుదొడ్లు మూత్రశాలలు ఉన్నాయా అని విద్యార్థులను కలిసి సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన భోజనం వండి పెడుతున్నారా లేదా అంటూ మధ్యాహ్న భోజన నిర్వాహకులను ప్రశ్నించారు.బిల్లులు వచ్చిన రాకపోయినా భోజనం బాగా పెడుతున్నామని నిర్వాహకులు చెప్పడంతో నిజామా కాదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఏమన్నా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులతో ఎమ్మెల్యే వివరించారు.45 నిమిషాల పాటు రెండు స్కూళ్లను విసిట్ చేసి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

## రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు..

**ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి..**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచన**



**ఉప్పల్,ఆగస్టు13 (సూర్యరేఖ)** రానున్న 3 రోజులు తెలంగాణలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని,ఉప్పల్ ప్రజలు సైతం తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు సూచనలు పాటించాలన్నారు.స్కూల్‌కు వెళ్లేటప్పుడు వర్షపు కోట్లు లేదా గొడుగులు ఉపయోగించాలని రోడ్లపై నీరు చేరిన చోట్ల నడవడం లేదా ఆడుకోవడం నివారించాలని సూచించారు. ఉద్యోగస్తులు ఆఫీసులకు వెళ్ళేప్పుడు రోడ్ల పరిస్థితి తెలుసుకోవాలని నీటితో నిండిన రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు వేగం తగ్గించి నడపాలని విజ్ఞప్తి చేశారు.అధికార యంత్రాంగం అత్యవసర సహాయక బృందాలు సిద్ధంగా ఉంచాలని వర్షాలు,వరదలతో ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఉప్పల్ తిప్పల్ తీరినట్టే..!




**సీఎం,మంత్రి ఆదేశాలతో అర్ధరాత్రినే**

**ప్రారంభమైన పనులుఫలించిన పరమేశ్వర్ రెడ్డి కృషి**

**ఉప్పల్,ఆగస్టు13 (సూర్యరేఖ)** ఉప్పల్ లో రోడ్డు తిప్పల్ తీరనుంది.ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని రోడ్డు సమస్యకు చెక్ పడనుంది.రోడ్డు నిర్మాణం,గుంతల పూడ్చివేత పనుల ప్రారంభంతో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి.దీనికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతోనే సాధ్యమైంది.ఈ సమస్యను సీఎం,మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయించడంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్,లు కృషి ఫలితంగానే సాధ్యమైంది.

**పనులు పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి..**

ఉప్పల్ లో ప్రధాన రహదారిపై చేపట్టిన పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం అర్ధరాత్రినే రహదారి నిర్మాణం, మరమ్మతు పనులు ప్రారంభం అయ్యాయి. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు.

## కోతులు బాబోయ్ కోతులు..

**కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలి..**

**కోతుల బెడద వల్ల వ్యవసాయ రంగానికి రక్షణ లేకుండా పోయింది.**

**రోడ్లపైకి వెళ్ళుటకు జంకుతున్న ప్రజలు..**

**పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్న విద్యార్థులు..**



**కొల్చారం,ఆగస్టు13(సూర్యరేఖ)** కొల్చారం మండల వ్యాప్తంగా కోతులు జనవాసాలలోకి గుంపులు,గుంపులుగా ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది.ఆకలితో అలమటిస్తూ,అడవులను వదిలేసి గ్రామాల్లో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. కోతుల దాడులలో గాయపడిన వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నాయి.గ్రామాల్లో ఇంటి తలుపులు వేయడం మర్చిపోతే ఇక అంతే సంగతులు కోతులు ఇంట్లోకి ప్రవేశించి వంట సామాగ్రి,దుస్తులు,ఆహార పదార్థాలు చిందర-వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి.తమ అవసరాల కోసం ప్రజలు రోడ్లపైకి వెళ్లడానికి జంకుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్నారు.వసతి గృహాలలో ఉన్న విద్యార్థినీ,విద్యార్థులు కోతుల బారినపడి గాయాలైన సందర్భాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కోతుల బెడద వల్ల మండల వ్యాప్తంగా రైతాంగానికి, వ్యవసాయ రంగానికి రక్షణ లేకుండా పోయింది.కోతులు ఆగం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి రక్షించాలని కొల్చారం మండలం వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మండల సమైక్య గ్రామీణ శిక్షణా తరగతులు



**నిజాంపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని మండల సమైక్య భవనంలో బుధవారం వృద్ధ మహిళలు,వికలాంగులు,కిషోర బాలికల సంఘాల ఏర్పాటుకు ఓబి,వివోఎలకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని సిసి స్వరూప తెలిపారు.మహిళా సంఘాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ స్వామి, ఓబీలు వివోఏలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిరోదించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి





జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్
జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో
మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం..

**నారాయణ పేట,ఆగస్టు13 (సూర్యరేఖ)** మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తి గత బాధ్యత మాత్రమేకాక,సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ,మాదక ద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా యోగేష్ గౌతమ్. బుధవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవుతానని,డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారినపడకుండ ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు,అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల సమాజానికి ముఖ్యంగా యువతకు తీవ్రనష్టం కలుగుతుందని జిల్లాలో డ్రగ్స్ గజాయి వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి చేయడం జరుగుతుందని,ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించడానికి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.అలాగే ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డ్రగ్స్ ని సమూలంగా నిర్మూలించాలని డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (డిఎఆర్) ఎండి రియాజ్ హుల్ హక్,ఆర్ఐ నరసింహ,ఎస్సై సునీత,ఆర్ఎస్ఐ,లు శివశంకర్, కృష్ణ చైతన్య శ్వేత శిరీష డిపిఓ డిసిఆర్బి ఎస్బి, ఐటీ కోర్ స్టాఫ్,ఆర్ముడు రిజర్వు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

తెల్లవారుజామునఅష్టదిగ్బంధనం..వందల మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్
కొత్త వ్యక్తులు షెల్టర్ తీసుకుంటే సమాచారం ఇవ్వాలి..
భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి..
దొంగతనాల పట్ల ప్రజలు జాగ్రత్త లు పాటించాలి..
డిఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్సర్చ్ నిర్వహిస్తున్నామని డిఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు.నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలోని అట్కర్ గల్లిలో బుధవారం ఉదయం 60 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో ఆకస్మికంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు 250 ఇండ్లను సోదాలు నిర్వహించి కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించారు. ఎవరైన కొత్త వ్యక్తులు ఉన్నారా అని,సరైన పత్రాలు లేని 56 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ నల్లపులింగయ్య మాట్లాడుతూ...నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని,ప్రజల రక్షణ ప్రజలకు భద్రత భావం,సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి,ఎవరైనా కొత్త వ్యక్తులు నేరస్తులు,వచ్చిషెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం తెలుస్తుందని తెలిపారు.చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతనియమాలు పాటించాలని కోరారు.వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు కల్గిఉండాలి




అన్నారు, మహిళలు, చిన్నపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు మహిళలు ఆపద సమయంలో స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు స్వచ్ఛందంగా సీసీ.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి తెలిపారు.రానున్న రెండురోజులు భారీ వర్షాలు వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.రాబోయే పండుగలను ప్రజలంతా కుల మతాలకతీతంగా శాంతియుతంగా నిర్వహించు కోవాలని తెలిపారు.ప్రజల భద్రత,శాంతి భద్రత పరిరక్షణ కోసం ఇలాంటి కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు భవిష్యత్తులో కొనసాగుతాయని ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని డిఎస్పి తెలిపారు.ఈ కార్యక్రమంలో కోస్గి సీ.ఐ.సైదు లు,ఎస్.ఐ.లు బాలరాజు,విజయ్ కుమార్, రాముడు ఎస్.ఎం.నవీద్ రమేష్ మహేశ్వరి, గాయత్రి పోలీసు ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ ఆంటీ డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన

ఎస్సై రాజేష్

**నిజాంపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో గుడ్ షేఫర్డ్ స్కూల్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ,డ్రగ్స్ పైన అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...గ్రామస్తులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని,డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలన్నారు.కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలని ఎలాంటి సమస్యలు సందేహాలు ఉన్న 112 నెంబర్ కు డయల్ చేసినచో కావలసిన సహాయం అందుతుందని తెలిపారు.అలాగే సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. చివరిగా గ్రామస్తులకు విద్యార్థులచే డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గుడ్ షేఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బస్సుల కొరత ప్రయాణికులకు ఇబ్బందులు..



**నిజాంపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** మండలంలో బస్సుల రద్దీ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో రామాయంపేట సిద్దిపేటకు10 నిమిషాలకు ఒక బస్సు ఉండేదని,కానీ ఇప్పుడు బస్సుల సంఖ్యను తగ్గించారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలులోకి వచ్చాక ఈ పరిస్థితి దారుణంగా మారిందంటున్నారు.765 డీజీ రోడ్డు పనులు పూర్తి కాగా,బస్సుల సంఖ్య పెంచకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఉప్పల్ సీఐ భాస్కర్ కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**ఉప్పల్,ఆగస్టు13 (సూర్యరేఖ)** ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా (ఎస్ హెచ్ ఓ ) గా పదవి బాధ్యతలు స్వీకరించిన కే.భాస్కర్ ను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.సిఐ భాస్కర్ ను సన్మానించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి,గడ్డం రవికుమార్,బిపిన్ దేవేంద్రచౌదరి తదితరులు ఉన్నారు..ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

## ఉప్పల్ సీఐ భాస్కర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ.జలీల్ పాషా



**ఉప్పల్,ఆగస్టు13 (సూర్యరేఖ)** ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన సిఐ (ఎస్ హెచ్ ఓ ) గా పదవి బాధ్యతలు స్వీకరించిన కే.భాస్కర్ ను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో నాయకులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నరసింహ,రఫీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. సీనియర్ సిటిజెన్ల సూచనలు సలహాలను తీసుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు.అందరి సహాయ సహకారాలు అవసరమని ఈ సందర్భంగా సూచించారు.ఏవైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగ..

ఇలియాస్ అలీ



**కామారెడ్డి,ఆగస్టు13(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అలీ కుటుంబ సభ్యురాలు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు షబ్బీర్ అలీ కుమారుడు మహమ్మద్ ఇలియాస్ అలీ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాఇచ్చారు.ఈ కార్యక్రమంలో నౌసిలాల్ నాయక్ గుడుగుల శ్రీనివాస్ హస్మత్ ఖదీర్ అతిక్, శంకర్ బన్సీ రాజిరెడ్డి రామ చంద్రం అలీ బద్రి ఆమెర్, గంప ప్రసాద్ మినహాజ్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి





**జేపీసీ నాయకుల డిమాండ్**

**బెల్లంపల్లి,ఆగస్టు13 (సూర్యరేఖ)**బెల్లంపల్లి,పాత సీఎం ఆఫీసు క్రాస్ రోడ్డు దుస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడారు. గుంతల మయమైన రహదారి నిర్మాణం జరిగే వరకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు ప్యాచ్ వర్క్ వేయాలని డిమాండ్ చేశారు.బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఫ్లై ఓవర్ నుండి మొదలుకొని కన్నాల ఫ్లైఓవర్ వరకు కొత్త రోడ్డు నిర్మించాలన్నారు. చౌడేశ్వరి,ఏఎంసీ,గాంధీ విగ్రహం,కన్నాలఫ్లైఓవర్ వరకు రోడ్డు గుంతలు పడ్డాయన్నారు.వర్షం పడితే గుంతలో నీరు చేరి వాహనదారులు తీవ్ర అసౌకర్యం గురవుతున్నారని వాపోయారు.తూతూ మంత్రంగా గుంతలను పూడ్చడం కాకుండా శాశ్వత రోడ్డు నిర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు.దీనికి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్,స్థానిక మున్సిపల్ కమిషనర్ తక్షణమే చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. లేనిపక్షంలో జేపీసీ ఆధ్వర్యంలో చేసే ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని దానికి అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు టి.మణిరాంసింగ్, చాంద్ పాషా మహేందర్ శంకర్,రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన హంగులతో సెంట్రల్ బ్యాంక్ ప్రారంభం






**నిజాంపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** మండలం పరిధిలోని కల్వకుంట గ్రామంలో నూతనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ను బుధవారం హైదరాబాద్ జోనల్ హెడ్ ధారా సింగ్ నాయక్,రీజినల్ హెడ్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నూతన హంగులతో బ్యాంకు ప్రారంభించామని బ్యాంకు ఖాతాదారులకు మంచి సేవలు అందిస్తామన్నారు.అలాగే బ్యాంకులో లాకర్ సదుపాయం,తోపాటు గోల్డ్ లోన్ అందిస్తున్నామని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.20 బ్యాంకులో పొదుపు చేసుకున్నట్లయితే 2 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని,ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన వార్షిక ప్రీమియం రూ.436తో 2 లక్షల జీవిత బీమా లభిస్తుందన్నారు.అనంతరం ప్రమాద బీమా చేసుకున్న ఇద్దరు కుటుంబాలకు రూ.2 లక్షల చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కృష్ణ చైతన్య చౌదరి, స్వరాజ్,రమానంద్ పండిత్ సిద్ధాంత్ గ్రామస్తులు చింతల స్వామి,రెడ్డి శెట్టి రవీందర్ హరీష్,మసూద్ అలీ దయాకర్ మధు సూదన్ రెడ్డి రవీందర్ రెడ్డి సంజీవ్ జోగేలి రాజు వినోద్ శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





**నారాయణపేట,ఆగస్టు13 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ సీహెచ్ సీ (సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని) బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ప్రసూతి గది,స్కానింగ్ ల్యాబ్,దయాల సిసిసెంటర్,జనరల్ వార్డు,డ్రగ్స్ స్టోర్,ను ఆమె పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రి ల్యాబ్ కు వెళ్లిన కలెక్టర్ అక్కడ రోజుకు ఎన్ని రక్త పరీక్షలు,ఎలాంటి పరీక్షలు చేస్తున్నారని,టీబీ నిర్ధారణ పరీక్షలు ఎంత మందికి చేస్తున్నారని,టీబీ కోసంసేకరించిన నమూనాలకు ఎక్కడ స్టోర్ చేస్తున్నారని,చేసిన పరీక్షల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారా ? లేదా? అని ప్రశ్నించారు. డయాలసిస్ సెంటర్ లోకి వెళ్ళి ఎన్ని బెడ్స్ ఉన్నాయని,ఎంతమంది డయాలసిస్ చేసుకుంటున్నారనే వివరాలను తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణలో పారిశుద్ధ్య పనులు చేయించాలని మరుగు దొడ్ల తలుపులను మరమ్మత్తు చేయించాలని మున్సిపల్ కమిషనర్ శంకర్,కు సూచించారు.అనంతరం జనరల్ వార్డుకి వెళ్ళి రోగులతో వైద్య సేవల గురించి ఆరా తీశారు.ఓపీ విభాగానికి వెళ్లి రోజుకు ఎంత మంది అవుట్ పేషంట్స్ వస్తుంటారని,అక్కడి వైద్య సిబ్బందిని ప్రశ్నించగా 200 నుంచి 300 మంది దాకా అవుట్ పేషంట్స్ వస్తుంటారని సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు.ఆస్పత్రిలో నమోదు అవుతున్న సీజనల్ వ్యాధుల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ కేసు లేమీ లేవు కదా అని ప్రశ్నించగా ఇప్పటి దాకా వైరల్ ఫీవర్ కేసులే ఎక్కువగా నమోదు అయ్యాయని సిబ్బంది తెలిపారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం అన్నారు.చివరగా డ్రగ్స్ స్టోర్ కి వెళ్ళి నిల్వఉన్నమందులను పరిశీలించారు.డ్రగ్స్ కాలపరిమితి ఎలా తెలుస్తుందని డ్రగ్స్ స్టోర్ ఫార్మాసిస్టును అడగడంతో డ్రగ్స్ వచ్చినప్పుడు తాము రిజిస్టర్ తో పాటు కంప్యూటర్ లోనూ నమోదు చేస్తామని,మందుల నిల్వను బట్టి కాల పరిమితి ముగిసిన వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని ఫార్మాసిస్టు కలెక్టర్ కు తెలిపారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం..పది పరీక్షలు పాత పద్ధతిలోనే జరుగుతాయి

**రవికుమార్ కాపూరి.**



**నాంపల్లి,హైద్రాబాద్, ఆగస్టు13(సూర్యరేఖ)** పది పరీక్షలు ఇకనుంచి పాత పద్ధతిలోనే,80:20 విధానంలో పరీక్షలు జరపాలని జీవో జారీచేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల ట్రస్మా స్వాగతిస్తుందని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా) ఆసిఫ్ నగర్ మండల కమిటీ అధ్యక్షులు న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్ రవికుమార్ కాపూరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రవికుమార్ కాపూరి మాట్లాడుతూ..ఈ విధానం పాఠశాలల్లో నాణ్యమైన,సమగ్ర విద్యను ప్రోత్సహిస్తుందని విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు,అలాగే వారిలోని క్రియేటివిటీని వెలుగు లోకి తీసుకురావడానికి ఈ విధానం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించడమే కాకుండా,వారి నిరంతర కృషి, ప్రాజెక్టు పనులు,అసైన్మెంట్ల వంటి అంతర్గత మూల్యాంకనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. ఈ విధానం సమగ్ర మూల్యాంకన విధానం (సిసిఈ) యొక్క లక్ష్యాలను నెరవేరుస్తుందని,విద్యార్థులకు సమానమైన మూల్యాంకనాన్ని అందిస్తుందని రవికుమార్ కాపూరి అభిప్రాయపడ్డారు. 2025-26 విద్యా సంవత్సరం నుండి ఈ విధానం అమలులోకి రానున్న నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం పట్ల ట్రస్మాసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ విషయంపై ట్రస్మా పలు దపాలుగా పదో తరగతి పరీక్షలను 80:20 పద్ధతిలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తో పటు ఇతర విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగిందన్నారు.దీంతో ట్రస్మా చేసిన ప్రతిపాదనల పట్ల ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడంతో,ఇక పాతపద్ధతిలోనే పదవతరగతి పరీక్షలు జరగనున్నాయని విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్ననిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి,పాఠశాల విద్యాశాఖ అధికారులకు రవికుమార్ కాపూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## జియాగూడ కూడళ్లలో ఘనంగా హర్ గర్ తిరంగా యాత్ర..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు13(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఆదేశాల ప్రకారం జియాగూడ డివిజన్ లో హర్ గర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో జియాగూడ కూడళ్లలో జాతీయ పతాక తిరంగా బైక్ ర్యాలీని అంగరంగ వైభవంగా నిర్వహించామని భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీపార్టీ అనుబంధ సంఘాల నాయకులు,హిందూ బంధువులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జియాగూడ డివిజన్ అధ్యక్షులు జగదీష్ యాదవ్,జియాగూడ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్,శివకుమార్ యాదవ్,సీనియర్ నేత దర్పల్లి నర్సింహ తులసీ దాస్,లక్ష్మీనారాయణ్,రమేశ్ చౌగులే,తదితర నాయకులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ లంగర్ హౌస్ శాఖ నూతన అధ్యక్షులుగా డి.రాజేశ్వర్..




**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు13 (సూర్యరేఖ)** అంబెద్కర్ భవన్ లోగల షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు దొమ్మటి సుదర్శన్ లంగర్ హౌస్ శాఖా నూతన కార్యవర్గం ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ లంగర్ హౌస్ శాఖా నూతన అధ్యక్షులుగా డి.రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శిగా బోగి బాలరాజ్,లను ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోని దళితులకు న్యాయం చేకూరుస్తానని తెలుపుతూ ప్రమాణం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హరిదాస్ పురా అధ్యక్షులు బోగి మహేష్,జనరల్ సెక్రటరీ దొమ్మటి శ్రీకాంత్,ఎస్.సి.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు ఎం.జ్ఞానేశ్వర్ ఆర్.టి.ఏ.రమేష్,పూర్ణ చందర్,పాండు,తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవదాన దినోత్సవం




**కామారెడ్డి,ఆగస్టు13(సూర్యరేఖ)**రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో విఆర్కె జూనియర్ కళాశాలలో ప్రపంచ అవయవదాన దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా న్యూరాలిజిస్ట్ డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ గీరెడ్డి మాట్లాడుతూ. దేశంలో అవయవ దానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు దీనిపైన పూర్తి అవగాహన పెంపొందించుకొని అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు.రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అవయవ దానం పైన అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ. దేశంలో రోజురోజుకు అవయవాలు కావాల్సిన వారి సంఖ్య పెరిగిపోవడం చాలా బాధాకరమని అవయవదానం చేయడానికి ముందుకు వచ్చే వారి సంఖ్య ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో చాల తక్కువగా ఉందని అన్నారు.దీనిపైన మరింతగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని,అవయవ దానం చేసిన వారి కుటుంబాలను ప్రభుత్వం గౌరవించి ఆర్థికంగా సహకారాన్ని అందజేస్తే మరింత మంది అవయవదానం చేయడానికి ముందుకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్,కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి వెంకటరమణ రోటేరియన్స్ సుధాకర్,సంతోష్,నవీన్,ప్రిన్సిపాల్ శంకర్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# 72 గంటలు అప్రమత్తంగా ఉండండి..అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు13(సూర్యరేఖ)** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి సూచించారు.జీహెచ్ఎంసీ, హైడ్రా విద్యుత్, రెవెన్యూ,ఇతర అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విధంగానే వివిధ విభాగాల అధికారులతో బుధవారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి వార్డు కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.విభాగాల వారీగా అధికారులు,సిబ్బంది వర్షాల నేపథ్యంలో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ. హరిలాల్ నాయక్,శానిటేషన్ డి.ఈ. చందన వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ ఏ.ఈ.రాజ్ కుమార్ హైడ్రా మార్షల్ వీరేందర్ ఎంటమాలజీ సూపర్వైజర్ మహేందర్ అజయ్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ బజారు జగన్నాథగౌడ్ లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవిరెడ్డి,భాస్కర్ రెడ్డి సుంకు, శేఖర్ రెడ్డి కుసంగుల సతీష్ ముదిరాజ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# మేడ్చల్ లో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయండి




**బెల్లంపల్లి,ఆగస్టు13(సూర్యరేఖ)** బెల్లంపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో తెలంగాణ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)రాష్ట్ర నాలుగో మహాసభల గోడప్రతులను సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,లు మాట్లాడుతూ... భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు సుదీర్ఘకాలంలో ఈ దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించినది.ఎన్నో పోరాటాలు జరిపినది.పీడిత ప్రజల,కార్మికుల హక్కుల గురించి అనేక ఉద్యమాలు జరిపి ప్రైవేటు రంగ బ్యాంకులను జాతీయం చేసిందన్నారు.ప్రజలకు జీవించే హక్కు గురించి ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ నైజాం నవాబుకు,పెత్తందారు వ్యవస్థకు దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి ఉండాలని మహోన్నతమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాది మంది కమ్యూనిస్టులు నేలకొరిగారని తెలిపారు.ఇంతటి మహోన్నతమైన చరిత్ర కలిగిన తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలను మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో జరుపుకోవడం జరుగుతుంది అన్నారు.ఈ మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బికేఎంయు జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్కపెల్లి బాబు,పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,డి. హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోచం పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూర్ రామచందర్ గుండా ప్రశాంత్,నాయకులు ఇనుముల రాయమల్లు, లింగంపల్లి లింగయ్య,రామగిరి వెంకటి అవునూరి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డిజిటల్ లిటరసీ కృత్రిమ మేధస్సు పై ప్రత్యేక శిక్షణ..



**నారాయణపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ అక్షరాస్యత మరియు కృత్రిమ మేధస్సుపై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బుధవారం నారాయణ పేట జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు.ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని మండల రిసోర్స్ పర్సన్స్,లు పాల్గొన్నారు.కొత్త కార్యక్రమంలోని అన్ని రకాల ఆక్టివిటీస్ చేస్తూ వివరంగా తెలుసుకున్నారు. కార్యక్రమానికి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ మండల విద్యాధికారి బాలాజీ ముఖ్యఅతిథులుగ హాజరై,డిజిటల్ నైపుణ్యాలు కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు.జిల్లా రిసోర్స్ పర్సన్స్గా నరేష్ హరిసూదన్ విష్ణువర్ధన్ రవికుమార్,శంకర్ సింగ్ తదితరులు శిక్షణా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగంలో ఉపయోగించే మార్గాలపై సవివరంగా శిక్షణ అందించబడింది.ఈ శిక్షణ ద్వారా జిల్లాలో డిజిటల్ అవగాహనను పెంపొందించడం,కృత్రిమ మేధస్సు వినియోగాన్ని పాఠశాల స్థాయిలో అమలు చేయడానికి మరింత దారులు తెరుచుకుంటాయని అధికారులు పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బీఆర్ఎస్ నేతలు



**ఉప్పల్,ఆగస్టు13(సూర్యరేఖ)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిలుకానగర్ డివిజన్ కి చెందిన చొల్లెటి విఘ్నేష్ అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా రూ.43,500లు మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును లబ్ధిదారుడు విగ్నేష్,కు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ మాస,మాజీ అధ్యక్షులు చెర్యాల శ్రీనివాస్,యూత్ లీడర్ శ్యామ్, లు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునేవారు డాక్టర్ ఏఎస్ రావునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**తహసిల్దార్ సతీష్ కుమార్**




**మందమర్రి,ఆగస్టు13(సూర్యరేఖ)** రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని మందమర్రి మండల తహసిల్దార్ పనగంటి సతీష్ కుమార్ శర్మ మండల ప్రజలకు సూచించారు.బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ...భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని హితవుపలికారు. చేపల వేట,సరదా కోసం కుంటలు,పోటెత్తే వాగులు, కాలువలు ఇతర జలాశయాల వద్దకు వెళ్లకూడదని, గ్రామీణ ప్రాంతాల్లో బలహీనంగా ఉన్న గట్లు, కల్వర్టుల పరిసరాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.శిథిలమైన ఇల్లు, ప్రహరీల వద్ద ఉండకుండా దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.తడిచిన చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు,కరెంటు స్తంభాలను తాకవద్దని సూచించారు.వర్షం కారణంగా ప్రయాణ సమయంలో అతివేగంతో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో వాహనం నడపాలని సూచించారు.చెట్ల కింద శిథిల భవనాల క్రింద ఉండరాదని సూచించారు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు.వర్షం కారణంగా ఏదైనా ఇబ్బందులు తలెత్తినా ఎవరైనా ప్రమాదంలో చిక్కుకున్నా రక్షించడానికి మండల రెవెన్యూశాఖ, మున్సిపల్ శాఖ,మండల ప్రజాపరిషత్ శాఖ,పోలీసు శాఖలు సిద్ధంగా ఉన్నాయని,సమస్యను అధికారుల దృష్టికి తీసుకరావాలని కోరారు.

# జీవితంలో డబ్బు,పరపతి కంటే విద్య శాశ్వతం





నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి

**నారాయణపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** జీవితంలో డబ్బు,పరపతి ఏదీశాశ్వతం కాదని, మనం చదివిన చదువే (విద్యే)శాశ్వతమని నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్నికారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. డబ్బు వస్తుంది..పోతుంది,కానీ నేర్చుకున్న విద్య మాత్రం మనతోనే చివరి దాకా ఉంటుందని ఆమె తెలిపారు.నేటి విద్యార్థులే రేపటి తరానికి వారసులు అన్నా రు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి,కష్టపడి చదువుకుని, పెంచిన తల్లిదండ్రులు,చదువు నేర్పించిన గురువులు ఉన్నఊరికి మంచి పేరు తీసుకు రావాలని ఆమె సూచించారు.నారాయణపేట, మహబూబ్ నగర్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ లో బుధవారం కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,నిస్వార్థ సేవ అనే అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికారెడ్డి ముఖ్యఅతిథులుగ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అరుదని,ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. యూత్ ఇస్ ఫ్యూచర్ ఆఫ్ ది కంట్రీ అని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో ఆడపిల్లలు రావడం తనకు ఆనందంగా ఉందన్నారు. జనాభా నిష్పత్తిలో ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందన్నారు. విద్యార్థి దశలో ఏం జరిగినా వారిదే బాధ్యత అన్నారు.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిషేధంపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు.విద్యార్థులు టీనేజ్ ను ఒక పరిమితిలో ఎంజాయ్ చేయాలని హద్దు దాట వద్దని ఆమె సూచించారు.విద్యార్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని,అలా అని ఉద్యోగమే జీవితం కాదని సెల్ఫ్ఎంప్లాయిమెంట్ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికికష్టాలు ఉంటాయన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే పీజీ పూర్తి చేశానని, ఎమ్మెల్యే అయ్యానని చదువును వదిలి పెట్టలేదన్నారు. ఎమ్మెల్యే అయినకొత్తలో చాలా మంది (ఎమ్మెల్యే) హైద రాబాద్ లోనే ఉంటుందని కామెంట్ చేశారని,కానీ పరీక్షల సమయంలో మాత్రమే హైదరాబాద్ లో ఉన్నానని,మిగతా రోజుల్లో ప్రజా సేవలోనే నిమగ్నమయ్యానని తెలిపారు.గత నవంబర్ లో పరీక్షల కోసం చదివితే ఒక్క ముక్క అర్థం కాలేదని పుస్తకం తీస్తేనే ఒక రకమైన భయం తనను వెంటాడిందని అయిన అలాగే ఏడుస్తూ. నవ్వుతూ చదివానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యేగా ఉన్నా ...ఏమైనా చేయవచ్చని తాను అనుకోలేద న్నారు.అయితే జీవితంలో ఇప్పటి దాకా ఏ పరీక్షలో ఫెయిల్ కాలేదని,ఎమ్మెల్యే అయ్యాక రాసిన పీజీ పరీ క్షలో కేవలం 5 మార్కుల తేడాతో ఫెయిల్ అయ్యానని,మళ్ళీ మేనెలలో పరీక్షరాసి జూన్ లో పాస్ అయ్యాను అని ఆమె తెలిపారు.ఫెయిల్ అయితే ఫీల్ కావొద్దని ఆమె విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం విద్యార్థులు ఫెయిల్ అయితే పూర్తిగా డిప్రెషన్ కు లోనవుతున్నారని అలా కాకుండ ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు. తానూ 8నారాయణపేట ఆడబిడ్డనని ఇక్కడి వాళ్ళలాగే తనకు గట్టి తనం ఉందని చమత్కరించారు. రాజకీయాలు రాజకీయాలే అని, చదువు,చదువే అన్నారు. చదువులో రాణిస్తే ఉండే సంతృప్తి వేరు అన్నారు. నేటి విద్యార్థుల చదువు వల్లే నారాయణపేట ప్రాంతానికి పేరు వస్తుందని, అందరూ కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ. విద్యార్థులకు ఉపయోగ పడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం సంతోషంగా ఉందని చెప్పారు. లైఫ్ స్కిల్,లైఫ్ గైడెన్స్ పై జరిగే ఈ కార్యక్రమానికి చెన్నై ముంబై హైదరాబాద్ నుంచి పేరు గాంచిన స్పీకర్లను ఆహ్వానించడంపై ఆమె నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఇంత మంచి నిష్ణాతులతో నారాయణపేటలో వేల సంఖ్యలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం జరగడం జిల్లా కలెక్టర్ గా తనకు ఎంతో గొప్పగా ఉందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు ఎలాంటి స్కిల్స్ అవసరం.?ఏంచేస్తే విజయం సాధిస్తారో తెలియజేసే ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు స్ఫూర్తి పొందాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మనస్తత్వ వేత్త,ప్రొఫెషనల్ కార్పొరేట్ ట్రైనర్,మోటివేషనల్ స్పీకర్ మల్లేష్ గంటన్నర పాటు చదువు తల్లిదండ్రులు,పుట్టిన ఊరు,దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం,నిస్వార్థ సేవ గురించి విద్యార్థులకు చెప్పిన విషయాలు,తెరపై చూపించిన అబ్దుల్ కలాం జీవిత చరిత్ర,వివిధ రంగాల్లో పేరు గాంచిన మహిళా మణుల విజయాలదృశ్యాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.వారిలో స్ఫూర్తిని నింపా యి.ఈ కార్యక్రమంలో చెన్నైకి చెందిన శౌర్య చక్ర అవార్డు గ్రహీత వెంబు శంకర్,ముంబైకి చెందిన ప్రముఖ గాయకుడు సాయిరాం అయ్యర్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి నారాయణపేట సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవరెడ్డి, మహబూబ్ నగర్ సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు,ఆ సేవాసమితి మిగతా సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల విద్యార్థులచే మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ




**నారాయణపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నారాయణపేట నందు ఆసుపత్రి సిబ్బంది వైద్యకళాశాల విద్యార్థులచే మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. "మాదకద్రవ్యాలకు నో చెప్పండి"అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకుసాగాలని ప్రతిజ్ఞ చేశారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సంపత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకుసాగుతు చేపట్టిన ఈ కార్యక్రమం యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,దీనికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని కోరారు.డ్రగ్స్ రహిత జీవన శైలిని అలవర్చుకోవాలని డ్రగ్స్ అమ్మటం,కొనడం నేరమే అని విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు మనమే డ్రగ్స్ కు దూరంగా ఉంటూ మన చుట్టు పక్కల ఉన్న వారిని డ్రగ్స్ కు అలవాటు పడకుండ వారికి అవగాహన కల్పించాలి ఎవరైనా డ్రగ్స్ కు బారిన పడిన వారిసమాచారం సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.డ్రగ్స్ అలవాటు చేసుకోవడం వల్ల మన శరీరం లోని గుండె మెదడు ఊపిరితిత్తులు,కిడ్నీ,లివర్ వంటి అవయవాలు దెబ్బతింటాయి తద్వారా వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. గంజాయి, కొకైన్,వంటి డ్రగ్స్ చెడు స్నేహితుల వల్ల,ప్రభావితం కావడం జరుగుతుంది.కాబట్టి అటువంటి వారిని దూరంగా ఉండాలని వారు తెలిపారు.కళాశాల, ఆసుపత్రి నందు కానీ ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలకు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.కిరణ్ ప్రకాష్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య హెచ్ ఓడి డాక్టర్ నజ్మా,ఆర్ఎంఓ డాక్టర్ రాఘవేందర్, ఆఫీస్ సిబ్బంది ప్రవీణ్,నర్సింగ్ సూపరింటెండెంట్, నర్సింగ్ ఆఫీసర్,లు,వైద్య కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు అండగా ఉంటాం..

**రైతులకు చెక్కులపంపిణీ చేసిన నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికారెడ్డి**



**నారాయణపేట,ఆగస్టు13 (సూర్యరేఖ)** భూనిర్వాసితులకు అండగా ఉంటామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికారెడ్డి తెలిపారు.నారాయణపేట-కొడంగల్ ఎత్తిపో తల పథకంలో భూమి కోల్పోయిన ఊట్కూరు మండలం బాపూర్,దామరగిద్ద మండలం బాపన్ పల్లి,నారాయణపేట మండలం పేరపళ్ళ,కౌరంపల్లి శివారులోని దాదాపు 71మంది రైతులకు చెందిన51.36 ఎకరాల భూమికి సంబంధించిన 7 కోట్ల 7లక్షల నష్టపరిహారం చెక్కులను బుధవారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో రామచందర్ నాయక్,తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంపూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆమె తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కింద భూములు పోయినా ఇంత వరకుఇంకా రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని,మన జిల్లా సీ.ఎం. రేవంత్ రెడ్డి ఉన్నందుకే భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం డబ్బులను అందజేయడం జరుగుతుందన్నారు. భూనిర్వాసితులు నిరాశ చెందవద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిలో భూనిర్వాసితులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి,తమ భూములను ఇవ్వడం అభినందనీయం అన్నారు.రైతుల మేలు మరచి పోలేమని తెలిపారు. ఇన్నేళ్లు ఎడారిగా ఉన్న,ఈ ప్రాంతం నారాయణపేట-కోడంగల్ ఎత్తిపోతల పథకంతో పచ్చ బడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, దామరగిద్ద విండో అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, నారాయణపేట దామరగిద్ద, ఊట్కూరు తహసిల్దార్లు అమరేంద్ర కృష్ణ,తిరుపతయ్య చింతరవి ఆర్డిఓ ఆఫీస్ డీ.టీ.బాల్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం యువజన కాంగ్రెస్ నాయకులు మధు,కోట్ల రవి,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణ సివిల్ పనులు త్వరగా పూర్తి చేయాలి...

**అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్**



**నారాయణపేట,ఆగస్టు13 (సూర్యరేఖ)** మద్దూరు మండల కేంద్రంలో గర్ల్స్ హైస్కూల్ లో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,తో కలిసి డీఈఓ గోవింద రాజు ఎం.ఈ.ఓ,లు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...నాలుగు మండలాల పరిధిలో యుడైస్ డాటా వెంటనే అప్డేట్ చేయాలన్నారు.డ్రాప్ బాక్స్ లోని స్టూడెంట్స్ ఇంపోర్టు వెంటనే చేయాలన్నారు.విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.కాడా క్రింద వెంటనే సివిన్యూ పనులు పూర్తి చేయాలన్నారు.అప్పర్ పర్సంటేజ్ పెంచి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలన్నారు.ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు పెంచాలని తెలిపారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సుగుణమ్మ..

**సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం..**
**ఎమ్మెల్యే బండారి,కార్పోరేటర్ బన్నాల**



**ఉప్పల్,ఆగస్టు13 (సూర్యరేఖ)** అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరిన చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్రనగర్ కాలనీలో అపార్ట్మెంట్లో వాచ్మెన్గా నివాసం ఉంటున్న సుగుణమ్మకు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఆస్పత్రి ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సుగుణమ్మ ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం సుగుణమ్మకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ ఆభయం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవతో ఎంతో మందికి సేవలు









## సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి

**రాజేంద్రనగర్,ఆగస్టు13(సూర్యరేఖ)** మానవ సేవే మాధవ సేవ నిరంతరం ప్రజా సేవకు అంకితమై పని చేస్తుందని సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్‌లోని శివరాంపల్లి ప్రాంతానికి చెందిన గిద్దయ్య,నాగమ్మల కుమారుడు మధు(28)నాగర్‌కర్నూల్‌లోని ఒక ఆయిల్ మిల్లులో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో కొన్ని రోజుల క్రితం పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.మొదట హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స పొందిన ఆయన,పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం పంజాగుట్టలోని సువిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న సంస్థ సభ్యులు రూ.8 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని "మానవ సేవే మాధవ సేవా"ప్రతినిధుల దృష్టికి రావడంతో మధు కుటుంబానికి రూ.8 వేల ఆర్థిక సహాయం అందించామన్నారు.మధు చాలా చిన్న వయసులోనే ఆర్థిక ఇబ్బందులు,ప్రమాదం రెండింటిని ఎదుర్కొంటున్నాడు.సమయానికి సాయం అందితే ప్రాణం రక్షించవచ్చన్నారు.ఒక్కరి నిరుపేద ప్రాణం కాపాడితే అది జీవితంలో గొప్ప పుణ్యం అవుతుందని తెలిపారు. మనసున్న ధాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సహాయం చేయదలచిన వారు 6303437575 నంబర్ కు గూగుల్ పే/ఫోన్ పే ద్వారా సొమ్మును పంపవచ్చన్నారు.మధు ప్రాణ రక్షణలో మీరు కూడా భాగస్వాములు అవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జగదీష్ గోంత్యాల శ్రీనివాస్ సంతోష్ కుమార్ దినేష్ మంజుల అనిత,జి.నాగమణి గాయత్రి ఎం.హేమలత తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**




**రాజేంద్రనగర్,ఆగస్టు13(సూర్యరేఖ)** ప్రధాని మోడీ పిలుపులో భాగంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని ప్రతిపౌరుడు పాల్గొని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డినగర్ లో నిర్వహించిన ఆగస్టు15 వేడుకలలో భాగంగా బొడ్రాయి దగ్గర నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి బస్తీవాసులకు జాతీయ జెండా అందజేశారు. భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రధాని మోడీ 'హర్ ఘర్ తిరంగా' అనే కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. దేశభక్తి సమైక్యతా భావాలను దేశ ప్రజల్లో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని తెలిపారు.ప్రజలలో జాతీయ భవన పెంపొందించే లక్ష్యంతో భావి భారత పౌరులకు ప్రతి ఇంటి మీద పంద్రాగస్టు రోజు జెండా ఎగరేయాలని,లక్ష్యంతో భావిభారత పౌరులు అయిన చిన్నారులను ఎడ్యుకేట్ చేసే విధంగా తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆగస్టు13 నుంచి15 ఆగస్టు వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఎన్ని కష్టాలొచ్చినా ప్రజలంతా కలిసి మెలిసి ఉంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు.రకరకాల మతాలు, కులాలు,ప్రాంతాలు భాషలు ఉన్నపటికీ తామంతా ఒక్కటేననే భావంతో దేశ ప్రజలు జీవనం సాగిస్తున్నారని చెప్పారు.భారతీయత అంటే ఇదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,బొమ్మరాజు నర్సింహా,వెంకటరమణ,రమేష్ రెడ్డి,రావుల భాస్కర్ మురళీధర్ రెడ్డి,సంతోష్ గౌడ్, చిన్ రెడ్డి బుచ్చిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,గోపాల్ నాయక్ మన్మోహన్ రెడ్డి,పృథ్వీ ముదిరాజ్ మజర్ రామారావు ఆడికే శివ ప్రభుదాస్ శేఖర్ షాకీల్ కిరణ్ మల్లేష్ శంకర్ సుభాష్ సదానంద్ యాదగిరి చెన్నమ్మ సిద్దప్ప,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైనేజీపై కప్పు సమస్యకు పరిష్కారం చూపరా

**ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..**
**అధికారులపై మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు**





**మణికొండ,ఆగస్టు13(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీపై కప్పుల సమస్యతో ప్రజలు ప్రాణాలు కోల్పోతే కానీ సమస్యకు పరిష్కారం చూపరా అంటూ బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు.2021వ సంవత్సరం సెప్టెంబర్ నెల 25న వర్షాకాలంలో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్య వైఖరిలో భాగంగా భారీకేడ్లను కట్టనందువల్ల రజనీకాంత్ (35) సాఫ్టవేర్ ఉద్యోగి గోల్డెన్ టెంపుల్ ముందు డ్రైనేజీ లైన్ లో పొరపాటున పడి కొట్టుకొనిపోయి చనిపోయినట్లు గుర్తుచేశారు. రూ.5 లక్షలు అతని ప్రాణానికి మున్సిపల్ అధికారులు విలువ కట్టి చేతులు దులుపుకున్నారన్నారు.ఇప్పటి వరకు ప్రజలకు తెలియపరచకపోవడం ప్రభుత్వ అధికారుల ప్రత్యేకతగా ఉందని స్థానికులు తెలిపారు.మళ్ళీ అలాంటి చర్య పునరావృత్తం కాకుండా చూడడం అధికారుల ప్రథమ కర్తవ్యం కాగా,అధికారుల నుండి స్పందన మాత్రం శూన్యమని,అందుకు ఉదాహరణగా భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు అదే గోల్డెన్ టెంపుల్ ప్రక్కన గల కూడలికి ముందు నాణ్యత పాటించని డ్రైనేజీ కవరులు వేయడం జరిగిందని తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏ క్షణమైనా మంజీరా బ్యారేజి గేట్ల ఎత్తివేత..

**అప్రమత్తంగా ఉండాలని సూచించిన జలమండలి అధికారులు**


**రాజేంద్రనగర్,ఆగస్టు13(సూర్యరేఖ)** సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్ష సూచనతో ప్రాజెక్టులోకి 5 వేల క్యూసెక్కులు వరద నీరు వస్తుంది.కావున,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పవర్ హౌస్, ప్రాజెక్టు గేట్ల ద్వారా వరద నీటిని ఏ సమయంలోనైనా నదిలోకి వదలడం జరుగుతుందని నీటిపారుదల శాఖ ప్రకటించిన నేపథ్యంలో జలమండలి అధికారులు సైతం మంజీరా డ్యామ్ నుండి నీటిని విడుదల చేయనున్నారు.అందువల్ల మంజీరా డ్యామ్ దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా పశువులు,గొర్ల కాపరులు,చేపల వేటకు పోయే వారు నదిలోనికి వెళ్లరాదని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పంద్రాగస్టు వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి..

**నారాయణపేట,ఆగస్టు13(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఈ నెల 15న నిర్వహించే 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక,డైరీ డెవలప్మెంట్,క్రీడలు,యువజన సర్వీసులు,మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె తెలిపారు.

## ప్రగతినగర్ రహదారులపై దెబ్బ తిన్న సివరేజ్ పైపులైన్..

**సమస్యకు పరిష్కారం చూపిన అధికారులు**






**హైదరాబాద్,ఆగస్టు13(సూర్యరేఖ)** జలమండలి ఓఅండ్ఎం డివిజన్–పరిధిలోని ప్రగతినగర్ రోడ్ నెంబర్ 6 వద్ద ఉన్న 450 మిల్లీ మీటర్ల వ్యాసం గల ఆర్‌సీసీ సీవరేజ్ పైప్‌లైన్ తరచూ దెబ్బతింటూ,దాదాపు ప్రతి రెండో రోజు మురుగునీరు రోడ్లపైకి వెల్లువెత్తుతోంది.దీని వల్ల ప్రగతినగర్ రహదారులపై మురుగునీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగి ప్రతిరోజు భారీ వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతోందని గుర్తించారు.ఈ ప్రాంతాన్ని జనరల్ మేనేజర్ (ఎలక్ట్రికల్) మూసాపేట్ సెక్షన్ మేనేజర్ పరిశీలించగా సుమారు 18 అడుగుల (6 మీటర్ల) లోతు గల ప్రస్తుత డీప్ మాన్‌హోల్ పూర్తిగా కింద భాగంలో కూలిపోయిందని ఎప్పుడైనా పూర్తిగా కూలిపోవచ్చని తేలింది.ప్రస్తుతం జెట్టింగ్ వాహనం సిల్ట్ గ్రాబర్ వాహనాలను ప్రతిరోజు వినియోగిస్తూ మురుగునీటి ఉప్పొంగడాన్ని తాత్కాలికంగా నియంత్రిస్తున్నారు.తీవ్ర వర్షాల కారణంగా దెబ్బతిన్న మాన్‌హోల్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి జెట్టింగ్ వాహనం,సిల్ట్ గ్రాబర్ వాహనం,మురుగు కాలువ సిబ్బందిని అత్యవసరంగా నియమించారు.అదనంగా ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని తాత్కాలికంగా వాహన రాకపోకలను మళ్లించారు. వర్షాలు తగ్గిన వెంటనే కూలిపోయిన మాన్‌హోల్ పునర్నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించనున్నామని అధికారులు చెప్పారు.

## మంజీర నది ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**నాగులగారి మల్లేశంగౌడ్**



**కొల్చారం,ఆగస్టు13(సూర్యరేఖ)**బుధవారం రాత్రి సమయములో సింగూరు డ్యామ్ గేట్లు ఎత్తివేయడం జరుగుతున్నందున మంజీర నది తీర ప్రాంతాల ప్రజలవారు మరియు పశువులను మంజీర నది తీరా పరివాహక ప్రాంతంలోకి పశువులను,గొర్రెల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని, మండల ప్రజలందరూ మంజీర ప్రవహిత ప్రాంతాలకు వెళ్ళకూడదని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు.

# పంటల సాగులో సాగునీరే కీలకం

**పంటలు సాగు చేసే రైతులకు న్యాయ సేవలు అందించడమే లక్ష్యం..**
**తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్**

**కొల్చారం,ఆగస్టు13(సూర్యరేఖ)** కొల్చారం మండల కేంద్రమైన రైతు వేదికలలో ఆయా మండలాల తహసిల్దార్లు శ్రీనివాసాచారి శ్రీనివాస్,ల అధ్యక్షతన బుధవారం సాగు న్యాయ యాత్ర రైతు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.దీనికి తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పంటలు సాగు చేసే రైతులు విత్తనం వేసిన నాటి నుండి పంట చేతికొచ్చే,మార్కెట్ కు తరలించే వరకు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేసిన చట్టాలను రైతులకు తెలియజేయడం ద్వారా చట్టం రైతులకు చుట్టంగా మారి లీవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సాగు న్యాయ యాత్ర కార్యక్రమం చేపట్టినట్లు భూమి సునీల్ తెలిపారు.తినడానికి తిండి కోసం పంటలు పండించే దశ నుంచి మార్కెట్లో విక్రయించడం కోసం వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు,రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారం కోసం,సాగు విధానంలో వస్తున్న మార్పులకు తగ్గట్టుగా సాగు సాఫీగా సాగడం కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు అమలులోకి తీసుకువచ్చిందన్నారు.రైతులు చట్టాలను తెలుసుకొని వాటిని వినియోగించుకోగలిగితేనే రైతులు ముందుకు సాగే పరిస్థితులు వచ్చాయన్నారు. భూమి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నాణ్యతలేని విత్తనాలు ఎరువులు,పురుగు మందుల వల్ల నష్టం వాటిల్లినప్పుడు,మార్కెట్ మోసాలు జరిగినప్పుడు, పంటల బీమా అందనప్పుడు ఇలా పలు సందర్భాల్లో రైతులకు చట్టాలతో అవసరం ఏర్పడుతుందన్నారు.అందుకోసమే ప్రతి రైతుకు చట్టాలు తెలియజేయాలన్న సంకల్పంతో లీఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సాగు న్యాయ యాత్ర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన భూములకు సంబంధించిన చట్టాలపై భూభారతి చట్టం 2025పై అవగాహన కల్పించారు.భూమి నుండి పట్టాదారు పాసుపుస్తకం లేకపోతే తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం 20 25 సెక్షన్ 4 (6) రూల్ 4 ప్రకారం భూభారతి పోర్టల్ లో మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకొని కొత్త పట్టాదారు పాసు పుస్తకం పొందవచ్చని తెలిపారు. గతంలో ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు.మీ పాస్ పుస్తకంలో భూమి తక్కువగా నమోదైన సర్వేనెంబర్ మిస్సయిన పట్టాదారు పేరు ఇతర వివరాలు తప్పుగా రాసిన భూమి స్వభావం మారిన భూమి సంక్రమించిన విధానం తప్పుగా నమోదైన భూభారతి చట్టం సెక్షన్ 4(5) రూల్ నాలుగు



ప్రకారం భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని మార్పులు నమోదు చేసుకోవచ్చని అన్నారు.పంటల సాగులో కీలకమైన విత్తనం వల్ల రైతు నష్టపోతే పరిహారం పొందేలా నూతన చట్టాలను ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు. ఇందుకోసం రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని, విత్తనాలు తీసుకువచ్చిన డబ్బా,సంచిని దాచి ఉంచుకోవాలన్నారు.విత్తనాల గురించి సమాచారం తెలుపుతూ ఇచ్చిన కాగితాలను దాచి ఉంచాలని, వీలైతే కొన్ని విత్తనాలకు కూడా భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు.పంట నష్టం జరిగితే వెంటనే సంబంధిత కంపెనీ డీలర్ కు ప్రతినిధికి తెలియజేయాలని రైతులకు సూచించారు. వినియోగదారుల చట్టం 2019 క్రింద వినియోదారుల పురంలో కేసు నమోదు చేసి అలాంటి రైతులకు నష్టం జరిగిన పరిస్థితుల్లో నష్టపరిహారం పొందవచ్చు అన్నారు.విత్తనాలు కొనుగోలుకు చెల్లించిన ధర, సాగు అయిన ఖర్చు,తగ్గిన దిగుబడి విలువ రైతులకు కలిగిన మానసిక క్షోభకు పరిహారం పొందవచ్చని రైతులకు సూచించారు.రైతులు పంట సాగులో ప్రతి చొక్కా నీటు నీరు విలువైందని,అందుకే ప్రభుత్వం వాల్టా చట్టం తీసుకువచ్చింది అని భూమి సునీల్ అన్నారు. తెలంగాణ వాల్టా చట్టం 2002 ప్రకారం బోరు వేయాలన్నా భావితవ్వాలన్న చెట్టు కొట్టాలన్న ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అన్నారు.తెలంగాణ సాగునీటి చట్టాలు తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి కార్పొరేషన్ చట్టం 1997 సాగునీటి నిర్వహణ చట్టం 1997 సాగర్ సాగునీటి వనరుల నియంత్రణ చట్టం 2009 చట్టాల ద్వారా సాగునీటి నిర్వహణ రాష్ట్రంలో జరుగుతుందన్నారు. చెరువులను కాపాడుకోవాలని,చెరువులను ఎవరైనా ఆక్రమిస్తే భూఆక్రమణ చట్టం 1905 కింద ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు.ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ఈ అవగాహన సదులు క్షేత్రస్థాయి పర్యటన రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం



బ్యాంకులకు రైతులు పంట రుణాలు ఇవ్వాలి పంట సాగులో రైతులు బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చు అని,ఆర్బీఐ ఆదేశాలను అనుసరించి బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు తెలంగాణ మనీ లీడర్స్ చట్టం 13 49 పసలేని అనుసరించి రుణాలు ఇవ్వాలని రైతులను వేధిస్తే చట్టంపైన పైన చర్యలు ఉంటాయని భూమి సునీల్ రైతులకు అవగాహన కల్పించారు చిన్న రైతుల రుణాల నుండి విముక్తి పొందడం కోసం తెలంగాణ రుణ విముక్తి చట్టం 2016 ప్రకారం రాష్ట్ర రుణ విముక్తి కమిషన్, ను ఆశ్రయించవచ్చని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు.రైతులు సాగు చేసే పంటలకు బీమా చేసినప్పుడే రైతులకు ధీమా ఉంటుందని,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా కోసం పథకాలు తీసుకోవచ్చి అమలు చేస్తున్నాయని,రైతులకు కూడా ప్రీమియం చెల్లించి పంటల బీమా పొందవచ్చు అన్నారు. అకాల వర్షాలు కరువు పరిస్థితులు,తదితర కారణాల వల్ల పంట నష్టపోతే రైతులు బీమా పొందవచ్చు అన్నారు.ఈ సందర్భంగా,భూమి రిజిస్ట్రేషన్ పట్టాదారు హక్కులు,చట్టపరమైన రక్షణ,భూవివాదాల పరిష్కార మార్గాలపై విత్తన నష్టాల వల్ల తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ చైర్మన్ ఓఎస్ డి వెంకటహరిప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, లీవ్ సంస్థ న్యాయవాదులు, ప్రతినిధులు అభిలాష్ జీవన్ మల్లేష్,ప్రవీణ్ సందీప్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,నర్సాపూర్ పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్,మండల వ్యవసాయ అధికారులు శ్వేతాకుమారి,దీపిక,ఆయా మండలాల ఏఈవోలు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# హార్టికల్చర్ యూనివర్సిటీని సందర్శించిన సెంట్రల్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ పీఎస్ పాండే

**రాజేంద్రనగర్,ఆగస్టు13(సూర్యరేఖ)** బీహార్ లోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పిఎస్ పాండే ములుగులోని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని సందర్శించారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.రాజిరెడ్డి పరిశోధన,విద్య,ఔట్రీచ్ కార్యక్రమాలలో విశ్వవిద్యాలయం కొనసాగుతున్న చొరవలను హైలైట్ చేశారు.ములుగు క్యాంపస్‌లో యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ స్థాపనకు నిధులు మంజూరు చేయడంలో ఆయన చేసిన నిరంతర మద్దతుకు ఏడీజీ(వ్యవసాయ విద్య) న్యూఢిల్లీలోని ఐసీఏఆర్ గా గతంలో పనిచేసిన డాక్టర్ పాండేను ఆయన ప్రశంసించారు.మౌలిక సదుపాయాలు వనరులను అభివృద్ధి చేయడంలో విశ్వవిద్యాలయం చేస్తున్న ప్రయత్నాలను డాక్టర్ పాండే ప్రశంసించారు.తన ప్రసంగంలో ఆర్పీసీఏయూలో తన నాయకత్వ అనుభవం నుండి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. అధ్యాపకులు,సిబ్బంది కోసం సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం,అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో కొత్తగా ప్రవేశించేవారి కోసం దీక్షరంభ్ కోర్సును పరిచయం చేయడం విద్యార్థులను ప్రేరేపించడానికి వ్యవసాయ అనుబంధ శాస్త్రాల పట్ల మక్కువను పెంపొందించడానికి ప్రముఖ రిటైర్డ్ ప్రొఫెసర్లు,పూర్వ విద్యార్థులను నిమగ్నం చేయడం,పరిపాలనా ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ఇ-ఆఫీస్ వ్యవస్థలను అమలు చేయడం,అన్ని విశ్వవిద్యాలయ స్టేషన్లకు ఆదేశం ప్రకారం ఆదాయ ఉత్పత్తిని బలోపేతం చేయడం,రైతు-ఆధారిత పరిశోధనలను మెరుగుపరచడం విద్యార్థి-కేంద్రీకృత విద్యా కార్యక్రమాలను ప్రోత్సహించడం,అంతర్-సంస్థాగత సహకారాలను పెంపొందించడం ఉద్యానవన విద్యలో వినూత్న సాంకేతికతలను స్వీకరించడం గురించి కూడా ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ ఏ.భగవాన్, డాక్టర్ జె.చీనా డాక్టర్ టి.సురేష్ కుమార్,డాక్టర్ ఎం.రాజశేఖర్ డాక్టర్ ఎన్.సీనివాసన్,డాక్టర్ డి.విజయ,డాక్టర్ కె.వీరాంజనేయులు సంభాషణ సమావేశంతో ఈ సందర్శన ముగిసింది.ఈ సందర్భంగా సంస్థాగత అభివృద్ధి,మౌలిక సదుపాయాల బలోపేతం సహకార ప్రాజెక్టులపై ఆలోచనలు మార్పిడి చేయబడ్డాయి.



## మంజీరా ప్రవహిత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

తహసిల్దార్ శ్రీనివాస్ చారి



**కొల్చారం,ఆగస్టు13(సూర్యరేఖ)** రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని కొల్చారం తాహసిల్దార్ శ్రీనివాస్ చారి ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు.అలాగే సింగూర్ డ్యాం నుండి బుధవారం రాత్రి నీరు విడుదల చేస్తున్నారని మంజీరా ప్రవాహిత గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మంజీర ప్రాంతాలకు వెళ్ళవద్దని రైతులకు,గొర్రెల కాపరులకు చేపల వేటకు వెళ్లే మృత్యుకారులకు,మంజీరా ప్రవహిత ప్రాంతాలకు వెళ్లకూడదని ఆయన సూచించారు.శిథిలమైన ఇల్లు, ప్రహరీల వద్ద ఉండకుండా దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.తడిచిన చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు,కరెంటు స్తంభాలను తాకవద్దని సూచించారు.వర్షం కారణంగా ప్రయాణ సమయంలో అతివేగంతో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో వాహనం నడపాలని సూచించారు.చెట్ల కింద శిథిల భవనాల క్రింద ఉండరాదని సూచించారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు వహించాలని వర్షం కారణంగా ఏదైనా ఇబ్బందులు తలెత్తినా ఎవరైనా ప్రమాదంలో చిక్కుకున్నా రక్షించడానికి మండల రెవెన్యూశాఖ, మండల ప్రజా పరిషత్ శాఖ,పోలీసు శాఖ,లు సిద్ధంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు.

## రాంగ్ రూట్,మైనర్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు

**ఎస్సై సృజన**




**రామాయంపేట,ఆగస్టు13(సూర్యరేఖ)**మండల పరిధిలోని జాతీయ రహదారి 44పై నార్సింగి ఎస్సై బీమరి సృజన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాంగ్ రూట్ లో వస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ వాహనాలను రాంగ్ రూట్ లో నడపరాదని,మద్యం తాగి వాహనాలను నడపవద్దని,ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు.కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ విధిగా ధరించాలని సూచించారు.మద్యం మత్తులో లేదా రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ అని,ప్రాణం విలువైనదని ఒక్కసారి పోతే తిరిగి రాదన్న విషయం గుర్తుంచుకోవాలని వివరించారు.ప్రమాదంలో ఒక వేళ ప్రాణాలు పోతే తమపై ఆధార పడిన వారి గతి ఏమయి పోతుందో ఆలోచించుకోవాలని హితబోధ చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,మైనర్ డ్రైవింగ్ చాలా ప్రమాదమని అన్నారు.ప్రతీ ఒక్కరూ విధిగా వాహన దస్తావేజులు సంభందిత వాహన డ్రైవింగ్ లైసెన్స్,లను కలిగి ఉండాలని,డ్రైవింగ్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని,లేకపోతే జరిమానాలు,చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ మిస్బాఉద్దీన్, కానిస్టేబుల్ బాలరాజు,మోహన్,కుత్బుద్దీన్ పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల కన్వీనర్ గా భాస్కర్ గౌడ్

**రాజేంద్రనగర్,ఆగస్టు13 (సూర్యరేఖ)** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల కన్వీనర్ గా అత్తాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దగౌని భాస్కర్ గౌడ్ నియామకంయ్యారు.ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల న్నారు.ఈనెల 18న రవీంద్రభారతిలో



నిర్వహించే జయంతి ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నగౌడ కులస్తులు బహుజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.





# సీక్రెట్స్ రివీల్ చేయకండి: హృతిక్, ఎన్టీఆర్ రిక్వెస్ట్

ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌లు కలిసి నటించిన వార్ 2 చిత్రం మరికొన్ని గంటల్లో(ఆగస్ట్ 14) ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు 'వార్ 2' మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. మరికొన్ని గంటల్లో సినిమా రిలీజ్ అవుతుండడంతో అభిమానులకు స్పాయిలర్‌ల గురించి హీరోలు రిక్వెస్ట్ చేశారు. "వార్ 2' సినిమాను ఎంతో ప్రేమతో, ఎంతో కష్టపడి తెరకెక్కించాం. ఎంతో ప్యాషన్‌తో చేసిన ఈ మూవీ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాటిక్ దృశ్యాన్ని ఎక్స్ పీరియెన్స్ చేయడానికి అందరూ థియేటర్లలోనే సినిమాను చూడండి. దయచేసి సినిమాలోని సీక్రెట్లు, ట్విస్ట్‌లను రివీల్ చేయకండి. స్పాయిలర్‌లను ఆపండి. ఇది మీడియా, ప్రేక్షకులు, అభిమానులను మేం రిక్వెస్ట్ చేస్తున్నాము' అని అన్నారు. 'మీరు (అభిమానులు) 'వార్ 2'ని మొదటిసారి చూసినప్పుడు అనుభవించినంత ఆనందం, థ్రిల్, వినోదాన్ని మిగతా వారు కూడా అనుభవించాలి. స్పాయిలర్లు సీక్రెట్లు, ట్విస్టులు రివీల్ చేయడం వల్ల మిగతా వాళ్లకు ఆ అనుభూతి, అనుభవం ఉండదు. దయచేసి 'వార్ 2' కథను రహస్యంగా ఉంచండి' అని ఎన్టీఆర్ తెలిపారు.

# నిధి అగర్వాల్‌కు ప్రభాస్ సర్‌ప్రైజ్.. అదేంటో తెలుసా?

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఆహార ప్రియుడని మనకు తెలిసిందే. అంతేకాదు.. అతిథులకు మర్యాద చేయడంలో ఇంకా ముందుంటారు. అది సెట్‌లో అయినా.. ఇంట్లో అయినా సరే కడుపునిండా భోజనం పెట్టే పంపిస్తాడు. అలా ఇప్పటికే షూటింగ్స్‌తో పాటు పలువురు సెలబ్రిటీలకు సైతం భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. తాజాగా హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి ?అగర్వాల్‌కు భోజనం పంపించారు మన ప్రభాస్. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ప్రభాస్‌తో పాటు వంశీకి ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేసింది. ఆంధ్ర వంటకాలతో పాటు అద్భుతమైన మీల్స్ దొరికాయని సంతోషం వ్యక్తం చేసింది. ప్రభాస్ హీరోగా వస్తోన్న రొమాంటిక్ హారర్ ఫిల్మ్ ది రాజాసాబ్‌లో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ పలుసార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల టీజర్ రిలీజ్ చేసిన మేకర్స్.. ది రాజాసాబ్ విడుదల తేదీని ఫిక్స్ చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 5 థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్, మాళవిక మోహన్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఏపీకి ప్రభుత్వ కారులో నిధి అగర్వాల్ ప్రయాణించారు. ఓ ప్రైవేట్ ఈవెంట్‌కు వెళ్లిన నిధి అగర్వాల్‌కు ఏకంగా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని బోర్డ్ ఉన్న కారులో వెళ్లారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలొచ్చాయి. ఆ తర్వాత ఆ కారు ఏర్పాటులో తన ప్రమేయం లేదంటూ క్లారిటీ ఇస్తూ లేఖను పోస్ట్ చేసింది. గతనెల రిలీజైన హరిహర వీరమల్లులో హీరోయిన్‌గా నిధి అగర్వాల్ కనిపించింది.

# నా లక్ష్యం స్టార్ అవడం కాదు.. మిరాయి హీరో తేజ సజ్జా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకున్నాడు యంగ్ యాక్టర్ తేజ సజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు తేజ సజ్జా. అయితే ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయం చెప్పి అందరినీ షాక్‌కు గురిచేశాడు. తేజ సజ్జా తన లక్ష్యం స్టార్ అవడం కాదన్నాడు. మెగాస్టార్లు దశాబ్దాలుగా తయారవుతారని తేజ సజ్జా అభిప్రాయపడ్డాడు. హనుమాన్ తర్వాత నా లక్ష్యాలు మారిపోయాయి. నేను ఓ స్టార్ అవాలనుకోవడం లేదు. నాకు ప్రత్యేకించి యువ ప్రేక్షకులపై ప్రభావం చూపించే సినిమాలు తీయాలనుంది. ఇంకో 15-20 సంవత్సరాల తర్వాత కూడా జనాలు నన్ను జాంబిరెడ్డి యాక్టర్‌గానే గుర్తుంచుకుంటారని చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.



# అమ్మాయి సినిమా చేయడం అంత ఈజీ కాదంటూ ఏడ్చేసిన హీరోయిన్

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ లేటెస్ట్ మూవీ పరదా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేసిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదల కానుంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. మంగళవారం నాడు విజయవాడలో జరిగిన పరదా ఈవెంట్‌లో అనుపమ కన్నీళ్లు పెట్టుకుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొని పూర్తి చేసిన సినిమా పరదా. దయచేసి ఈ సినిమాకు సపోర్ట్ చేయండి అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఎందుకిలా ఎమోషనల్ అవుతున్నారన్న ప్రశ్నకు.. ఒక సినిమా చేయడం అంత ఈజీ కాదు. అందులోనూ ఒకమ్మాయి సినిమా చేసి ముందుకు రావడం అంత సులువేమీ కాదు. మూవీ చేయడానికన్నా దాన్ని రిలీజ్ చేయడానికే ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. నా సినిమా కాబట్టి చూడమని చెప్పడం లేదు. నేను చేసిన సినిమాల్లోనే సగం నాకు నచ్చవు. విమర్శిస్తూ ఉంటాను. కానీ, ఈ మూవీలో నేను విమర్శించడానికేం లేదు అంటూ ఏడ్చేసింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,